# జనసేనలో చేరేందుకు సిద్ధమైన మాజీ మంత్రి బాలినేని

మొదటి పేజీ తరువాయి

వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరేందుకు సిద్ధమైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డికి కూటమి నేతలు షాక్ ఇచ్చారు. అతని చేరికను స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నారు. నిన్నటి వరకు ప్రత్యర్థిగా ఉండి తమపై కేసులు పెట్టిన వారిని కూటమిలోకి రావడాన్ని స్వాగతించబోమని స్పష్టం చేశారు. బాలినేని జనసేన లోకి రావడం టీడీపీకే కాదు జనసేన పార్టీలో ఉన్న నాయకులకు ఇబ్బందే అని అన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి వలన ప్రతి టీడీపీ కార్యకర్త ఇబ్బంది పడింది వాస్తవం అని ఆవేదన వ్యక్తం చేశారు. బాలినేని జనసేన పార్టీలోకి రావడం వలన టీడీపీ కి వచ్చే నష్టం ఏమి లేదు.. రాదు అని అన్నారు. బాలినేని తో కలిసి పనిచేయాల్సి వస్తె పార్టీ ఆదేశాలు..అధిష్టానం సూచనమేర ముందుకెళ్తాం అని పేర్కొన్నారు. కాగా ఈరోజు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో బాలినేని భేటీ అయ్యారు. చేరికపై ఆయన పవన్ తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

### వైసీపీ మాజీ ఎమ్మెల్యే కూడా

జగన్ కు షాక్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను. వైసీపీకి రాజీనామా చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 22న పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన చేరనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే తన అనుచరులకు పార్టీ మార్పుపై సమాచారం ఇచ్చారు. ఆర్టీవీతో అయన ఎక్సక్లూజివ్ గా మాట్లాడుతూ.. తాను పార్టీ మారాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జనసేనలో చేరాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు. రేపు జగ్గయ్యపేటలో నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం కానున్నట్లు తెలిపారు. తన అనుచరులు కూడా జనసేనలో చేరనున్నట్లు పేర్కొన్నారు. కాగా అదే రోజు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి కూడా జనసేన కండువా కప్పుకోనున్నట్లు సమాచారం.

# ఐదుగురు మంత్రులతో సీఎంగా అతిషి ప్రమాణం..!

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : ముఖ్యమంత్రిగా అతిషి ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. సీఎంతో కలిపి ఐదుగురు నేతలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఇందులో గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయబోతున్నారు. ఈ సారి కొత్తగా ముఖేష్ అహ్లావత్ సైతం కేబినెట్‌గా ప్రమాణం సైతం ప్రమాణం చేయనున్నట్లు సమాచారం. ఆయన సుల్తాన్‌పురి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అరవింద్ కేజ్రీవాల్ కేబినెట్‌లో మంత్రిగా కొనసాగిన అతిషి సీఎంగా నియామకయ్యారు. సీఎంతో పాటు మంత్రులు సైతం ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేస్తారని ఆమ్ ఆద్మీ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామాతో పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. ఆ ప్రతిపాదనలకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. కేజ్రీవాల్ తన రాజీనామాతో పాటు కొత్త సీఎంగా అతిషి పేరును ప్రతిపాదిస్తూ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఎల్‌జీకి ప్రతిపాదనలు అందజేశారు. అలాగే, కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు సైతం ప్రతిపాదనలు పంపారు. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో శనివారం ప్రమాణస్వీకారం తేదీని ఎల్‌జీ స్వచ్ఛంగా నిర్ణయించారు. కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో సాంకేతికంగా మంత్రివర్గం మొత్తం రద్దవుతుంది. దాంతో అతిషితో పాటు మంత్రివర్గం సైతం ప్రమాణం చేయనున్నది. గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. వీరితో పాటు పలువురు ఎమ్మెల్యేలకు తొలిసారిగా కేబినెట్ బెర్తులు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆంధ్రప్రదేశ్‌కు అదానీ గ్రూప్ రూ. 25 కోట్ల భారీ విరాళం

మొదటి పేజీ తరువాయి

అమరావతి : భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు విరాళాల వెల్లువ కొనసాగుతుంది. ఇప్పటికే విరాళాల ద్వారా ఏపీకి సుమారు రూ. 350 కోట్లు వచ్చాయి. తాజాగా ఏపీకి వరద సహాయం కింద అదానీ గ్రూప్ రూ. 25 కోట్లను విరాళం గా ప్రకటించింది. ఈ మేరకు అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ విరాళం చెక్కును విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కి అందజేసినట్టు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్ మొదటివారంలో భారీ వర్షాలు పడడంతో ఏపీలోని పలు జిల్లాలు వరదలతో నీట మునిగాయి. ముఖ్యంగా బుడమేరు వాగుకు పడ్డ గండ్లకారణంగా విజయవాడ నగరం నీట మునిగింది. దాదాపు వారం రోజుల పాటు బాధితులు నీళ్లల్లోనే ఉండిపోయారు. దాదాపు రెండున్నర లక్షల మంది వరద ప్రభావానికి గురయ్యారు. ఇంటిలోని వస్తువులన్నీ నీట మునగడంతో అవి ఎందుకు పనికిరాకుండా పోయాయి. 40 మంది ప్రాణాలు కోల్పోగా వందల సంఖ్యలో పశుపక్షాదులు మృత్యువాత పడ్డాయి . ఏపీలో బాధితులకు అండగా నిలిచేందుకు ఏపీ, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న అనేక మంది పారిశ్రామిక, సామాజక వేత్తలు విరాళాలను ప్రకటించి ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు.

# రైతుల పోరుబాటతో కాంగ్రెస్ వెన్నులో వణుకు..

మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికార పార్టీ రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శిస్తూ తన అధికారిక ఎక్స్ ఖాతాలో హరీశ్ ఓ పోస్ట్ చేశారు. “రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజాభవన్?కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకుపుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడిక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటోంది. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతన్నలను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ పక్షాన దీనిని తీవ్రంగాఖండిస్తున్నాం. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేంటి? ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు, ఎందుకు ఇన్ని ఆంక్షలు? ప్రజాభవన్ కు రైతులు తరలివస్తున్నారంటే సీఎంకు ఎందుకు అంత భయం? రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే.. రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదు. రుణమాఫీ ఏమైందని నిలదీసేందుకు వస్తున్న రైతులకు ఏమని సమాధానం చెబుతావు? రేవంత్ రెడ్డి.. రైతులందరికి 2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, మాట తప్పావు. ఇప్పుడది నీకు, నీ ప్రభుత్వానికి ఉరితాడు కాబోతున్నది. రుణమాఫీ చేసి తీరేదాకా, నిన్ను బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు, తెలంగాణ రైతాంగం వదిలిపెట్టదు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. చరిత్రలో ఏనాడూ బాగుపడలేదు” అని హరీశ్ విమర్శించారు. ఈ పోస్ట్ ను కు ట్యాగ్ చేశారు.

# టీడీపీ- వైసీపీ నేతల సవాళ్లు

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల నెయ్యి ఉపయోగించారని సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి మాత్రమే ఉపయోగించామని, ఏ జంతువు నెయ్యి వాడలేదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై తిరుమల దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. వైవీ సవాల్‌పై టీడీపీ నేత కొలికిపూడి శ్రీనివాస్ స్పందించారు.

### ప్రమాణం చేద్దామా..

‘తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యతపై కొలికిపూడి శ్రీనివాస్ స్పందించారు. తిరుమల ప్రసాదం మీద ప్రమాణం చేద్దామని కోరారు. ఎప్పుడు, ఎక్కడ ప్రమాణం చేద్దామో మీరే చెప్పండి. ఏ రోజైనా వైసీపీ నేతలు, ఆ పార్టీ అధినేత జగన్ మాట మీద నిలబడ్డారా..? జగన్ ముఖ్యమంత్రి పదవి చేపట్టకముందు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సీబీఐ విచారణ కోరారు. సీఎం పదవి చేపట్టిన తర్వాత ఆ అంశాన్నే మరిచారు. ప్రత్యేక హోదా విషయంలో కూడా ఇలానే జరిగింది. తిరుమల లడ్డూ ప్రసాదంలో అవకతవకలు జరిగాయి. దమ్ము, ధైర్యం ఉంటే విచారణ కోసం డిమాండ్ చేయండి అని’ కొలికిపూడి శ్రీనివాస్ సవాల్ విసిరారు.

### నిర్ధారణ

తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో టీడీపీ, వైసీపీ మధ్య తీవ్రస్థాయిలో విమర్శలు కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఎన్డీడీబీ కాఫ్ ల్యాబ్ నిర్ధారించింది. శ్రీవారి లడ్డూను జూలై 8వ తేదీన ల్యాబ్‌కు పంపించగా, 17వ తేదీన నివేదిక అందజేసింది. నెయ్యిలో సోయాబిన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలు, చేప నూనె, బీఫ్ టాలో, పామాయిల్, పంది కొవ్వు వాడారని నివేదికలో పేర్కొంది. నెయ్యి కొనుగోళ్లలో ఎలాంటి నాణ్యత పాటించలేదని వివరించింది. లడ్డూ ప్రసాదంలో జంతువుల నెయ్యి వాడారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి ఆధారాలతో సహా నిరూపించారు.

# రేవంత్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోండి:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు సుదీర్ఘ లేఖ రాశారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష గురించి లేఖలో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి భాషపై కాంగ్రెస్ అధిష్టానం అభ్యంతరం చెప్పకపోవడంపై హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ దేశ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందన్నారు. రాహుల్ గాంధీని టెర్రరిస్ట్ అంటూ బీజేపీ చేసిన వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్.. కేసీఆర్‌పై రేవంత్ భాషను కట్టడి చేయకపోవడంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఒక రూల్.. గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని విమర్శించారు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు. రేవంత్ భాషను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్‌కు బీజేపీ వ్యాఖ్యలను ఖండించే నైతిక హక్కు కూడా లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమని.. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని హరీశ్ రావు విమర్శించారు. పోలీసులు సీఎం రేవంత్‌కు కీలుబొమ్మలుగా మారి నియంతృత్వ పాలనకు నిదర్శనంగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. సీఎం అనుచరులు నేరాలకు పాల్పడినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. హామీలపై నిలదీస్తే ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయిస్తున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తీరు పట్ల కాంగ్రెస్ అధిష్టానం మౌనం దురదృష్టకరం.

# కుప్పకూలిన గోల్డ్ రేటు..

మొదటి పేజీ తరువాయి



అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో నేడు దేశీయంగా పసిడి ధరలు మూడో రోజు కూడా తమ పతనాన్ని కొనసాగించాయి. దీపావళి, దసరా వంటి పండుగలకు ఆభరణాలను కొనుగోలు చేయాలనుకుంటున్న అనేక మంది పసిడి ప్రియులు సంతోషంలో మునిగితేలుతున్నారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత గోల్డ్ రేట్లు క్షీణించటం తీవ్రమయ్యాయి. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు ఏకంగా రూ.2800 పతనాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.6825, ముంబైలో రూ.6825, దిల్లీలో రూ.6840, కలకత్తాలో రూ.6825, బెంగళూరులో రూ.6825, కేరళలో రూ.6825, పూణేలో రూ.6825, వడోదరలో రూ.6830, జైపూరులో రూ.6840, లక్నోలో రూ.6840, మంగళూరులో రూ.6825, నాశిక్ లో రూ.6828, అయోధ్యలో రూ.6840, నోయిడాలో రూ.6840, బళ్లారిలో రూ.6825, గురుగ్రాములో రూ.6840 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.2500 తగ్గింపును చూసింది. ఈ క్రమంలో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన రిటైల్ రేట్లను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7445, ముంబైలో రూ.7445, దిల్లీలో రూ.7460, కలకత్తాలో రూ.7445, బెంగళూరులో రూ.7445, కేరళలో రూ.7445, పూణేలో రూ.7445, వడోదరలో రూ.7450, జైపూరులో రూ.7460, లక్నోలో రూ.7460, మంగళూరులో రూ.7445, నాశిక్ లో రూ.7448, అయోధ్యలో రూ.7460, నోయిడాలో రూ.7460, బళ్లారిలో రూ.7445, గురుగ్రాములో రూ.7460గా ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6825గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7445 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.96,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఫెడరల్ రిజర్వ్ సెప్టెంబర్ 18న వడ్డీ రేట్లను తగ్గించింది. ఇది -19 మహమ్మారి ప్రారంభమైన తర్వాత మొదటి రేటు తగ్గింపు. దీంతో వడ్డీ రేటు రెండు దశాబ్దాల గరిష్ఠ స్థాయి 5.3% నుంచి దాదాపు 4.8%కి తగ్గించబడింది. ఈ క్రమంలో గోల్డ్ స్పాట్ మార్కెట్‌లో బంగారం ధరలు ఔన్సుకు 0.9% పెరిగాయి. దీంతో ఔన్సు బంగారం ధర 2,592.39 డాలర్ల వద్ద ఉండగా.. గోల్డ్ ఫ్యూచర్స్ 0.2% పెరిగి 2,598.60 డాలర్ల వద్ద ఉన్నాయి.

# “ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి




ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉందని.. ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు, అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా ట్యాప్ కనెక్షన్లు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు తెలిపారు.

బీజేపీకి షాక్.. కాంగ్రెస్?లో చేరిన మనోహర్ లాల్ ఖట్టర్ మేనల్లుడు

సీఎం మాట్లాడుతూ.. “ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైసీపీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళతో పాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకున్నాయి. కానీ వైసీపీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు పదాలి. 2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమై ఉన్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సురక్షిత తాగునీటిని ప్రతి ఇంటికీ నిరంతరం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి”. అని సీఎం తెలిపారు.

ఐదారేళ్లుగా లేనిది ఇప్పుడెందుకు? జానీ మాస్టర్ కేసుపై లేడీ కొరియోగ్రాఫర్ సంచలనం

“ సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అయ్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం, వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలి, మిగతా 28 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నత స్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యం చేయండి. సురక్షిత నీటితో పాటు వేగంగా సరఫరా అయ్యేలా, లీకేజీలను పర్యవేక్షించడానికి వంటి తాజా సాంకేతికతను ఉపయోగించాలి. పురోగతి లేని పనుల టెండర్లు రద్దు చేయాలి. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలే జల్ జీవన్ మిషన్ ఆలస్యానికి కారణం ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉంటే ఈ పాటికే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరు అందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించిన కాలానికి మెయింటెనెన్స్ చేయడంతో పాటు ఏలాంటి క్వాలిటీ మెటీరియల్ వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగుల పెట్టాలి.” అని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

# వైసీపీలో త్యాగాలు చేసిన వారికి న్యాయం జరగలేదు: బాలినేని

మొదటి పేజీ తరువాయి



బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు.

సభల్లో జగన్ ఎప్పుడూ తన గురించి మాట్లాడలేదని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వాపోయారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ పవన్ కళ్యాణ్ తన గురించి మాట్లాడారని ప్రశంసించారు. తనపై పవన్ ఎంతో అభిమానంతో ఉన్నారని కొనియాడారు. పవన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. తనతోపాటు కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కలిసి జనసేనలో చేరుతారని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు.

వైసీపీకి వరుస షాక్‌లు.. మరో ముఖ్య నేత జంప్.!

జగన్ మనస్తత్వం అందరూ తెలుసుకోవాలి

“పవన్ కళ్యాణ్‌తో భేటీ తర్వాత జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నాను. ఒంగోలులో సభ ఏర్పాటు చేసి అక్కడ జనసేన కండువా కప్పుకుంటాను. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు నాతో జనసేనలోకి వస్తారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో పనిచేశాను. నా మీద నమ్మకంతో నాకు వైఎస్ రాజకీయ భిక్ష పెట్టారు. ఆరోజు జగన్‌తో కలిసి నడిచాం. నేను, 17మంది నేతలు కాంగ్రెస్‌కు రాజీనామా చేశాం. జగన్ ఎదగాలని మేము అప్పుడు ఉప ఎన్నికల్లో గెలిచి ప్రతిపక్షంలో ఉన్నాం. మా డబ్బులతో గెలిచి జగన్ వెంట నడిచాం. జీవితాంతం నా గుండెల్లో ఉంటారని జగన్ చెప్పారు. ఈ 17 మందిని వదలకుండా అండగా ఉంటాం అన్నారు. విశ్వసనీయత అని పదే పదే చెప్పే నువ్వు ఈ 17 మందిలో ఒక్కరినైనా మంత్రిని చేశావా. జగన్ మనస్తత్వం అందరూ తెలుసుకోవాలి. వైఎస్ మీద అభిమానంతో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వైసీపీలో కొనసాగాను” అని మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

### నాకు పదవులు ముఖ్యం కాదు..

“ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల జనసేనలోకి రాలేదు. నాకు పదవులు ముఖ్యం కాదు.. గౌరవం ముఖ్యం. పవన్ కళ్యాణ్‌కు ఇదే విషయాన్ని చెప్పి పార్టీ లోకి వస్తున్నా. నా చేరిక మీద సోషల్ మీడియాలో ఏవో ట్రోల్స్ చేస్తున్నారు. కూటమి పక్షాన అందరం కలిసి పని చేస్తాం. పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం నా పని తీరు ఉంటుంది. మూడు పార్టీల నేతలను కలుపుకుని వెళ్తాం. అడిగిన వెంటనే ఆహ్వానించినందుకు పవన్‌కు ధన్యవాదాలు. ఒంగోలులో ఎప్పుడు చేరేది త్వరలో తేదీ ఖరారు చేస్తాం” అని మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

# ఎన్డీయే కూటమి వంద రోజుల పాలన ఎలా ఉంది?




ఈ ఏడాది మే నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలిచింది. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయగా, తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన పవన్ కల్యాణ్, డిప్యూటీ సీఎం అయ్యారు. మంత్రివర్గంలో ఉన్న 25 మందిలో సీఎం సహా 21 మంది టీడీపీకి చెందినవారు కాగా ముగ్గురు జనసేనకు, ఒకరు బీజేపీకి చెందిన వారు. మరి 100 రోజులు పూర్తి చేసుకున్న ఎన్డీయే ప్రభుత్వం ఈ కాలంలో తీసుకున్న కీలక నిర్ణయాలు ఏంటి? ఒకసారి చూద్దాం. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా వివాదస్పదమైంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అదొక ప్రధానాంశంగా నిలిచింది. అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో నాడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వంటి వారు ప్రకటించారు. అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. గత ప్రభుత్వ హయాంలో బాగా విమర్శల పాలైన ఇసుక విధానాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రద్దు చేసింది. ‘ఉచిత’ ఇసుక విధానాన్ని తీసుకొచ్చింది.వినియోగదారుల నుంచి స్థానిక సంస్థల సీనరేజీ, రవాణా రుసుము మాత్రమే వసూలు చేయాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. అయితే, వాస్తవంలో రవాణా చార్జీలు వినియోగదారులకు భారంగా పరిణమించడంతోపాటు కొన్నిచోట్ల టీడీపీ నేతలే అడ్డగోలుగా రవాణాకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో మరోసారి సమీక్ష చేసిన రాష్ట్రమంతటా ఆన్‌లైన్ పర్మిట్ విధానం తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు.

### తెరుచుకున్న అన్న క్యాంటీన్లు

రూ.5 రూపాయలకు టిఫిన్, భోజనం అందించే ‘అన్న క్యాంటీన్ల’ను చంద్రబాబు ప్రభుత్వం పునరుద్ధరించింది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు (2014 -19) చివర్లో ప్రారంభమైన ఈ క్యాంటీన్లను జగన్ ప్రభుత్వంలో మూసివేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ వాటిని తెరిచారు.

### ఆరు గ్యారెంటీల సంగతి ఏంటి?

2024 ఎన్నికల్లో చంద్రబాబు ఆరు గ్యారెంటీలను బాగా ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేస్తామని చెప్పారు. . యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి . ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు . స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.3000 . ప్రతి మహిళకు నెలకి రూ. 1500 . ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అయితే ఇంతవరకు ఈ హామీలు అమలు కాలేదు. వాటి మీద కసరత్తు జరుగుతోందని త్వరలోనే అన్ని హామీలు అమలు చేస్తామని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి బీబీసీకి తెలిపారు. దసరా నుంచి గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని అన్నారు. ఇది ఇలా ఉంటే మరికొన్ని అంశాల్లో ప్రభుత్వం మీద విమర్శలు వచ్చాయి. ఆదాయం వచ్చే శాఖలపై పాలసీలు రూపొందించడంలో ఇప్పటికీ కాలయాపన జరుగుతోంది. ప్రధానంగా ఎక్సైజ్, మైనింగ్, ఇరిగేషన్ వంటి కీలక శాఖల పనితీరును పరిగెత్తించడంలో తాత్సారం జరుగుతోందనే విమర్శలున్నాయి.

### వంద రోజుల్లో ఎన్నో చేశాం: టీడీపీ

164 సీట్లతో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి 100 రోజుల్లో ఎన్నో హామీలు అమలు చేసిందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి అన్నారు. “ఈ వంద రోజుల్లో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం మళ్లీ ఓ నమ్మకాన్ని కలిగించింది. గతంలో వెయ్యి రూపాయల పింఛన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు సాగదీసిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు చూశారు. ఈ రోజున ముఖ్యమంత్రి అయిన నెలలోనే రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచిన చంద్రబాబు ప్రభుత్వాన్నీ చూస్తున్నారు. ఇలా 100 రోజుల్లో ఎన్నో రకాల ఘనతలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం సాధించింది” అని పట్టాభి అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన చూస్తే పరిపాలన కంటే ప్రతీకారం పైనే పాలకులు ఎక్కువ దృష్టి పెట్టినట్లు కనిపిస్తోందని అన్నారు. “చంద్రబాబు నాయుడు గతంలోని తన స్వభావానికి విరుద్ధంగా ఈసారి ప్రత్యర్థులపై ఎక్కువ దృష్టి పెట్టినట్లున్నారు. ప్రతిదానికీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని విమర్శలు చేస్తున్నారు. ముందు తాము ఇచ్చిన హామీలు అమలుపై సీఎం దృష్టి సారించాలి. ఇసుక పాలసీ అమలుపై మొదట్లో విమర్శలు వచ్చినా ఇప్పుడు ఫరవాలేదనే మాట వినిపిస్తోంది. బెజవాడ వరదల విషయంలో తొలిరోజు ప్రభుత్వం విఫలమైనప్పటికీ తర్వాత చంద్రబాబు నాయుడు అనుభవాన్ని రంగరించి సమర్థవంతంగానే ఎదుర్కొన్నారు” అని కృష్ణంరాజు బీబీసీతో అన్నారు.

## పట్టణ పేదరిక నిర్మూలన సమస్త లో జరిగిన అవినీతి చీటింగ్ కేసులో ముద్దాయి అరెస్ట్



బాపట్ల జిల్లా లోని సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : రేపల్లె పురపాలక సంఘము నందు 21 వ వార్డ్ పరిధిలో నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘముల సభ్యుల వారికి జరిగిన ఋణముల అవకతవకల పై కు పదక సంచాలకులు (ప్రాజెక్ట్ డైరెక్టర్ ) శ్రీ వెంకట నారాయణ గారు ఇచ్చిన రిపోర్ట్ పై రేపల్లె పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది. కేసు దర్యాప్తు లో బాగముగా ఈ రోజు అనగా ది 18.09.2024 వ తేదీన ప్రధమ ముద్దాయి అయిన షేక్ ముంతాజ్ బేగం ఏ మున్ని అమీర్ జానీ , 39 సంవత్సరములు, ముస్లిం, 21 వ వార్డ్, నిమ్మగడ్డ వారి వీధి, రేపల్లె పట్టణము అను ఆమెను రేపల్లె సబ్ డివిజన్ పోలీస్ అధికారి గారి సూచనల మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ మల్లికార్జునరావు గారు అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరచగా ఆమెకు 15 రోజుల రిమాండ్ విధించినారు. ఈ సందర్బముగా గారు మాట్లాడుతూ ఈ కేసులో బాధితులు ఎలాంటి ఆందోళన చెందనవసరము లేదని చట్టపరముగా న్యాయము చేస్తామని తెలిపినారు.

## చీటింగ్ కేసు లో ముద్దాయి అరెస్టు



రేపల్లెసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :పట్టణ పేదరిక నిర్మూలన సమస్త లో జరిగిన అవినీతి చీటింగ్ కేసులో ముద్దాయి అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ మల్లికార్జున తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా లోని రేపల్లె పురపాలక సంఘము నందు 21 వ వార్డ్ పరిధిలో నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘముల సభ్యుల వారికి జరిగిన ఋణముల అవకతవకల పై కు పదక సంచాలకులు (ప్రాజెక్ట్ డైరెక్టర్ ) పీ వెంకట నారాయణ ఇచ్చిన రిపోర్ట్ పై రేపల్లె పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది. కేసు దర్యాప్తు లో బాగముగా ఈ రోజు అనగా ది 18.09.2024 వ తేదీన ప్రధమ ముద్దాయి అయిన షేక్ ముంతాజ్ బేగం ఏ మున్ని అమీర్ జానీ , 39 సంవత్సరములు, ముస్లిం, 21 వ వార్డ్, నిమ్మగడ్డ వారి వీధి, రేపల్లె పట్టణము అను ఆమెను రేపల్లె సబ్ డివిజన్ పోలీస్ అధికారి సూచనల మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ ఎ మల్లికార్జునరావు అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరచగా ఆమెకు 15 రోజుల రిమాండ్ విధించినారు. ఈ సందర్బముగా సీఐ మాట్లాడుతూ ఈ కేసులో బాధితులు ఎలాంటి ఆందోళన చెందనవసరము లేదని చట్టపరముగా న్యాయము చేస్తామని తెలిపినారు.

## సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన మహేశ్వరి కుటుంబానికి అండగా నిలబడ్డ “వడ్ల నందు”.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :బంటారం మండల పరిధిలోని సల్బత్తపూర్ గ్రామానికి చెందినా మహేశ్వరి అనారోగ్యంతో బాధపడుతూ బీరంగూరలోని శ్రీ వేద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా హాస్పిటల్ ఖర్చులు భరించలేని స్థితిలో లేరు అని తెలుసుకొని వికారాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్లన్ నందు శ్రీ వేద హాస్పిటల్ యజమానియాని సంప్రదించగా మహేశ్వర్ కి రెండు కిడ్నీలో సమస్యలతో బాధపడుతున్న సందర్భంగా స ల్బత్తాపూర్ గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి కి ఆర్థిక సహాయంతో వెన్నంటే ఉన్నారు. బంట్వారం మండల పరిధి సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన జి.మహేశ్వరి రెండు కిడ్నీల సమస్యతో సహాయం కోసం వేచి చూడగా, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ “వడ్ల నందు” బీరంగూడ లోని శ్రీ వేద హాస్పిటల్ యాజమాన్యాన్ని సంప్రదించి దాదాపు 10 లక్షల వరకు అయ్యే వైద్య ఖర్చులు 6 లక్షల 50 వేల వరకు(?6,50000/-)తగ్గించి వడ్ల నందు వంతుగా 1,00,000/- లక్ష రూపాయలు మరియు టెస్టులు చేయిస్తానని, ఆ కుటుంబానికి అండగా ఉంటానని వడ్ల నందుహామీ ఇచ్చారు.

## వికారాబాద్ జిల్లావిద్య అధికారి రేణుక దేవి...!!



జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని స్పెషల్ ఆఫీసర్, పిజిసిఆర్టి, సిఆర్టిటి మరియు పిఈటి లు అలాగే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని స్పెషల్ ఆఫీసర్ సిఆర్టీల ఖాళీలలో తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు గత సంవత్సరం ఆన్లైన్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగింది. తద్వారా మెరిట్ లిస్ట్ ఆధారంగా ఖాళీలను భర్తీ చేయడం జరిగింది..!!

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ప్రస్తుతం 2024 - 25 విద్యా సంవత్సరంలో ఉన్నటువంటి ఖాళీలను గత సంవత్సరం నిర్వహించిన పరీక్ష మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులతో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయమని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

**ఖాళీల వివరాలు :**

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్ 03, పీజీ సీఆర్టీ ఇంగ్లీష్ - 05, పీజీ సీఆర్టీ ఫిజిక్స్ - 01, పీజీ సీఆర్టీ కెమిస్ట్రీ - 02, పీజీ సీఆర్టీ బాటనీ - 01, పీజీ సీఆర్టీ నర్సింగ్ - 04, పీజీ సీఆర్టీ తెలుగు - 03, సీఆర్టీ తెలుగు 01, సీఆర్టీ హిందీ - 03, సీఆర్టీ ఇంగ్లీషు - 02 , సీఆర్టీ మాథ్స్ - 06 , సీఆర్టీ ఫిజికల్ సైన్స్ - 04, సీఆర్టీ బయోలాజికల్ సైన్స్ - 04, సీఆర్టీ సోషల్ 01, మరియు పిఈటీ - 05, అలాగే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో - స్పెషల్ ఆఫీసర్ 01 , సీఆర్టీ మాథ్స్ 01 మొదలగు ఖాళీలు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధి ధృవీకరించడం జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన గణేశ్ ఉత్సవాలు

### సహకరించిన సిబ్బందిని సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో సహకరించిన అన్ని ప్రభుత్వ విభాగాల సిబ్బంది ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ, రెవిన్యూ, పోలీస్,విద్యుత్ సిబ్బందితోపాటు,మీడియా సభ్యులను సైతం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మఖ్తల్ పట్టణం ప్రశాంతతకు మారుపేరని, గణేశ్ ఉత్సవాలు ఎలాంటి చిన్న ఇబ్బంది లేకుండా ముగియడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను సర్పంచ్ అయ్యాక 2001లో ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలు తీసుకెళ్ళే సాంప్రదాయం ప్రారంభించానని, అదే విధంగా గణేశ్ ఉత్సవాల్లో సహకరించిన సిబ్బందికి సైతం సన్మానించే కార్యక్రమం ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించాలని సూచించారు. ఈసారి గణేశ్ నిమజ్జనం ఆలస్యంగా జరిగినా ఎంతో ఓర్పుతో సహకరించిన పోలీస్, మున్సిపల్, విద్యుత్, రెవిన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కాకుండా పూర్తిగా మట్టి గణపతులను ప్రతోష్టించేలా కొత్త ఒరవడిని సృష్టించి రాష్ట్రంలో నే మఖ్తల్ ను ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దామని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. అనంత చతుర్దశి లోపు నిమజ్జనం పూర్తి చేసుకునేలా అన్ని పార్టీలతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, నిర్ణయం తీసుకుందామని అన్నారు. గణేశ్ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు అన్నదానం చేపట్టారని, మఖ్తల్ నియోజకవర్గం పరమత సహనానికి నిదర్శనమని అన్నారు. ముస్లింల ర్యాలీకి సైతం అందరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు, ఎంపీడీవో రమేష్, ఏఈ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పావని, మల్లికార్జున్, నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, సాయి ఫైనాన్స్ శీను, గణేశ్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్ , శంషొద్దీన్ , వాకిటి శ్యామ్ , బోయ రవికుమార్, కావలి తాయప్ప, మందుల నరేందర్, కట్టా వెంకటేష్, నగేశ్, వాకిటి హన్మంతు, సత్యారం రవి, కావలి రాజేందర్, గుడెబల్లూర్ నాగరాజ్ , రంజాన్ ,ఫయాజ్, అబ్దుల్ రహమాన్, నయుం, అసముద్దీన్, వాకిటి అంజనేయులు,,కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంమహిళ, శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధులు దరఖాస్తు చేసుకోవాలని

### వికారాబాద్ జిల్లా మహిళ,శిశు, దివాంగుల సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు జిల్లా సంక్షేమ అధికారిణి మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వికారాబాద్ జిల్లా ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లాలోని విశిష్ట సేవలందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు అక్టోబర్ ఒకటో తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు మంగళవారం తెలిపారు అర్హులైన వారు ఈ నెల 25 సాయంత్రం ఐదు గంటల లోపు హైదరాబాద్ మలక్ పేట్ లోని నల్గొండ క్రాస్ రోడ్ బస్ స్టాప్ పక్కనున్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని అప్లికేషన్ ఫారం, పురస్కారాల కేటగిరీల కొరకు అర్హత మరియు ఇతర వివరములకై డిపార్ట్మెంట్ వెబ్ సైట్ లో చూడగలరని జిల్లా సంక్షేమ అధికారిని . కృష్ణవేణి వికారాబాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

## మహిళ సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం..!!

### తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా రూ.500 /- లకు గ్యాస్ సిలిండర్లు పొందుతున్న లబ్దిదారులకు గుర్తింపు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, గుర్తింపు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి .. ఈబి సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికల్లో మాటిచ్చాడు, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా మాట నిలబెట్టుకున్నాడు మన నాయకుడు రేవంత్ రెడ్డి .ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం. యావత్తు తెలంగాణలో ఉన్న ఆడపడుచులందరి ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వంప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత



బస్సు సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిపదేళ్ల బిఆర్ఎస్, బిజెపి పాలనలో మహిళలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని,మహిళ సంఘాలను నిర్లక్ష్యం చేశారు, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదు, సిలిండర్ ధర రూ.400 నుండి రూ.1000 లు పెంచిన ఘనత గత ప్రభుత్వానిదేనని అన్నారు.గతంలో మహిళలకు చేయుతన అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంబడే మహిళ సంఘాలకు పూర్వ వైభవం వచ్చిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు ఇప్పటికే పావలా వడ్డీ రుణాలు పునః ప్రారంభించారు,అమ్మ ఆదర్శ కమిటీల్లో భాగస్వామ్యం చేశారు. సబ్సిడీ ద్వారా రూ.500 కే అందిస్తున్నామని, త్వరలో మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ.2500 రూపాయలు ఇస్తామని అన్నారు.సంబంధింత అధికారులతో మాట్లాడి అమ్మ ఆదర్శ కమిటి సభ్యులు చేసిన పనులకు త్వరలోనే డబ్బులు మంజూరు చేయడం జరిగిందని, అలాగే మహిళ సంఘం సభ్యుల విన్నపం మేరకు మహిళ సమాఖ్య భవనంకు 20 లక్షల రూపాయలు మంజూరు ఇస్తామని మాటిచ్చిన ఎమ్మెల్యే. ఏళ్ళ నుంచి వివాదంలో ఉన్న నీళ్ళపల్లి అటవీ భూముల వివాదంకు పరిష్కారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే సొంతం. గత ప్రభుత్వం ఆర్థిక శాఖ ఆమోదం లేకుండానే బషీరాబాద్ మండలంలో పనులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, వైస్ చైర్మన్ చందర్,సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, సీనియర్ నాయకులు వేంకటేష్ మహా రాజ్, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శంకరప్ప తో పాటు డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళ సమాఖ్య సభ్యులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు..

## ఏచూరి యువతకు ఆదర్శం కావాలి



ఏలేశ్వరం,సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలని సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు అనుబంధ క్వారీ లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసూరి విద్యార్థి దశ నుండి వామపక్ష పోరాటాలలో తనదైన ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, రౌతు సత్యనారాయణ, గాంధారపు ఉప్మాకర్ రావు, బూడి జగదీష్, ముప్పిడి శామ్యూల్, చింతపల్లి రాజులమ్మ, పూలమాటి పద్మలత, విజ్జిన మంగ, విప్పర్తి అప్పలకొండ ఉన్నారు.

## ప్రజా భవన్ ముట్టడికి వెళ్లకుండా పలువురు బిఆర్ఎస్ నేతలను ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు తరలించారు..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గంసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : టిఆర్ఎస్ పార్టీ రైతు సమస్యలపై పోరాటం లో భాగంగా ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చింది అధినేత పిలుపు మేరకు రైతుల సమస్యలపై ప్రజాభవన్ ముట్టడికి వెళ్ళనివ్వకుండా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులను మియాపూర్ పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని మియాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు పోలీసుల అదుపులో వాల హరీష్ రావు, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్ గౌడ్, కిరణ్ యాదవ్, ఓబరా శ్రీనివాసరావు, రోజా తదితరులను ముందు జాగ్రత్తతో బిఆర్ఎస్ నేతలను పోలీస్ స్టేషన్,కి తరలించారు..

## వైసీపీ నాయకుడు కబంద హస్తాల నుండి తన ఆస్తిని కాపాడాలంటూ మహిళ ఆందోళన



ఏలేశ్వరం,సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ఏలేశ్వరం మండలంలోని పేరవరం గ్రామంలో మాజీ వైసీపీ నాయకుడు ప్రస్తుత సర్పంచ్ భర్త అయినా బేరి అరవింద్ కుమార్ కబంధ హస్తాల నుండి కోట్ల రూపాయలు విలువ చేసే తమ ఆస్తిని కాపాడాలంటూ బేరి రామ తులసి స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాయకుడు మాజీ సర్పంచ్,ప్రస్తుత సర్పంచ్ వరలక్ష్మి భర్త బేరి అరవింద కుమార్ తన కుటుంబానికి సంబంధించిన కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశాడని, కనీసం ఇంట్లో అడుగు పెట్టినా చంపుతానని బెదిరిస్తున్నాడని కన్నీటితో ఆవేదన వ్యక్తం చేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పేరవరం గ్రామానికి చెందిన భేరి రామ తులసి అనే మహిళ భర్త మృతితో అన్ని భాద్యతలు తానై కుమారుడు, కుమార్తె ను ,ఉపాధి కోసం ఇతర దేశాలకు పంపారు. తనభర్త, మరిది ఉమ్మడి ఆస్తులు పంచుకొని ఎవరి బ్రతుకులు వారు జీవనం సాగించారు. రామ తులసి పిల్లలు వద్ద కొన్నాళ్ళు గడిచిన తర్వాత సొంత ఇంటికి వచ్చేసరికి వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా మరిది భేరి అరవింద కుమార్ రూ 3 కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశాడు. తమ సొంత ఇంటికి కూడ వెళ్లకుండా

**రాళ్ళ దాడి చేస్తూ,చంపేస్తామని బెదిరిస్తూ.**

తెల్ల కాగితాలపై సంతకాలు చేయమంటూ వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తంచేశారు.

కేసులు నాకు కొత్త కాదని దిక్కున్న చోట చెప్పుకో మంటున్నాదని బందువులు ఆరోపిస్తున్నారు.వైఎస్ఆర్సీపీ నాయకుడు గతంలో ఓ గంజాయి కేసులో జైలు కెళ్ళి వచ్చాడని, ప్రస్తుతం బైలు పై తిరుగుతున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేసింది.

## ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..!!

-జీవో 60 ప్రకారము కనీస వేతనం 35000 అమలు చేయాలి..!!

-రాజీవ్ ఆరోగ్యశ్రీ జిల్లా అధ్యక్షులు జి బాలరాజ్

అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్ మెమోరండం ఇచ్చారు..!!

-రాబోయే పి ఆర్ సి లో కనీస వేతనం 35000.

రూ వేలేతోపాటు టి ఏ.డి ఏ లు కల్పించాలి..!!

-వీధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్గ్రేసియా చెల్లించాలి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెలో భాగంగా ఈరోజు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్ కి ఆరోగ్యశ్రీ ఉద్యోగులు జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ సిఐటియు జిల్లా అధ్యక్షులు మైపాల్ ఆధ్వర్యంలోమెమోరాండం ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను చెప్పడం జరిగింది ఈ సమ్మె భాగంలో పాల్గొన్నటువంటి మిత్రులు ప్రధానంగా ప్రధాన డిమాండ్స్ ఉద్యోగ భద్రత కల్పించాలి ,డిపిఓ కేడర్ కల్పించడం, కనీస వేతనం కల్పించాలి, జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 35000.. రూ..అమలు పరచాలి , టి ఎ, డి ఏ లు ఇవ్వాలిఆరోగ్యశ్రీ ఉద్యోగుల వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జి బాలరాజు, ఊరెళ్ళా నర్సింలు , సి ప్రభాకర్, బి బుచ్చయ్య,సిహెచ్ శ్రీనివాస్ , టి అరుంధతి, జయశ్రీ ,శైలజ,ఎస్ నరసింహులు, టీ శంకరప్ప, మహేష్ కుమార్, పాల్గొన్నారు

## చిరుధాన్యాలతో పోషక విలువలు .

### సూపర్వైజర్ పద్మావతి.



గుంటూరు జిల్లా సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మామిళ్ళపల్లి సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. తద్వారా రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరుధాన్యాలతో పాటు పాలు ,గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ ప్రదర్శన చేసి పౌష్టికాహార మాసోత్సవాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి .



పొన్నూరు సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఎన్నికల సూపర్వైజర్స్, బి ఎల్ వో లకు సమీక్ష సమావేశం జరిగింది. పొన్నూరు ఎన్నికల అధికారి ఫణి కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన ఎన్నికల క్లెయిమ్స్ ను పరిష్కరించాలని ప్రతి ఒక్కరు హౌస్ టు హౌస్ విజిట్ చేసి సర్వే నూరు శాతం విజయవంతం చేయాలన్నారు. కొత్త ఓటర్లను గుర్తించాలన్నారు. ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 3వ వార్డులో పౌష్టికాహార మాసోత్సవాలు



పొన్నూరు సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని 3వ వార్డు భవన్నారాయణ స్వామి పేట ఎరుకులవాడ అంగన్వాడి కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు పాల్గొన్నారు. పొన్నూరు సెక్టార్ సూపర్వైజర్ శ్యామల పాల్గొని మాట్లాడుతూ గుడ్లు, పాలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవడం వలన గర్భిణీలు ,బాలింతలకు రక్తహీనత లోపం తగ్గుతుందని తద్వారా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాల



సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా వివిధ రకాల పౌష్టికాహార తినుబండారాల స్టాల్స్ ప్రదర్శించారు. అంగన్వాడి కార్యకర్తలు సుకన్య, పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు, శ్రీనివాస్, ఏఎన్ఎం ఆశా వర్కర్ దీప్తి , గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.



## ఐడియల్ కాన్వెంట్ ప్రిన్సిపల్ ఉషారాణి మృతి

పొన్నూరుసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ ఐడియల్ కాన్వెంట్ ప్రిన్సిపాల్ ఉషారాణి గురువారం ఉదయం మృతి చెందారు. ఆమె పార్థివ దేహాన్ని పలువురు పట్టణ ప్రముఖులు దర్శించి నివాళు లర్పించారు. ప్రిన్సిపల్ ఉషారాణి మృతి పట్ల పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలలు సెలవు ప్రకటించారు.

## పొంచి ఉన్న ప్రమాదం..



పొన్నూరు సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆలూరు గ్రామం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ప్రైవేటు కేబుల్ స్తంభం విరిగి పడి కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. బలమైన గాలులు వీస్తే రోడ్డుపై స్తంభం పడి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది. గత నాలుగు రోజుల నుంచి కేబుల్ స్తంభం తీగలపై వేలాడుతున్న సంబంధిత కేబుల్ నెట్వర్క్ యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత కేబుల్ యాజమాన్యం త్వరగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మిలాద్ ఉన్ నబి ర్యాలీ సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించిన సీపీ....

-ప్రశాంతమైన వాతావరణంలో ర్యాలీ నిర్వహించాలని మత పెద్దలకు సూచన....

-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం లో సీపీ సందర్శించి, ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లు ను పెద్దపల్లి డీసీపీ చేతన ,ఇతర పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి ప్రశాంతమైన వాతావరణం లో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. రెండు రోజుల కిందట శాంతియుత వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గణేశ్ నిమజ్జనం కార్య క్రమంలో పోలీసులు సక్సెస్ అయ్యారని, అదే స్పూర్తితో మిలాద్-ఉన్-నబీ ర్యాలీలను కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేసి ర్యాలీలు నిర్వహించే నిర్వాహకులతో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ. ర్యాలీ తీసే మార్గాలను ముందుగానే తెలుసుకొని, ఆ మార్గాల్లో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్త్ ఏర్పాటు జరిగింది అన్నారు. సిపి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపెల్లి ఏ సి పి జి కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.



## నిర్దేశించిన గడువు లోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలి....

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : నిర్దేశించిన గడువు లోగా ఖరీఫ్ 2023-24 , రబీ సీజన్ లకు సంబంధించి పెండింగ్ రైస్ డెలివరీని తప్పని సరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న . రైస్ డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 కు సంబంధించి బాకీ ఉన్న రైస్ డెలివరీ నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రా రైస్ మిల్లులు వారికి కేటాయించిన ధాన్యాన్ని ప్రాసెస్ చేసి ప్రతిరోజు కనీసం 30 ఏసికే లు డెలివరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైస్ డెలివరీ ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, రైస్ మిల్లులు పూర్తి స్థాయిలో నడుస్తూ నిర్దేశించిన గడువు లోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.పెండింగ్ బాయిల్డ్ రైస్ డెలివరీ ప్రక్రియ సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భాద్యతలు స్వీకరించిన కనిగిరి,హెచ్ యంపాడు ఎస్సైలు




కనిగిరిసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :కనిగిరి పట్టణ మరియు హనిమంతునిపాడు మండల నూతన సబ్ఇన్స్పెక్టర్లుగా శ్రీరామ్ మరియు మాధవరావులు గురువారం భాద్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లాలో జరిగిన సాధారణ బదిలీల నేపథ్యంలో కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాకు కొత్త ఎస్సైలను జిల్లా ఎస్పీ నియమించిన విషయం పాఠకులకు విధితమే. ఈసందర్భంగా నూతన భాద్యతలు చేపట్టిన శ్రీరామ్ మరియు మాధవరావులు మాట్లాడుతూ ఆయా మండలాల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిణ చర్యలు తప్పవని హెచ్చరించారు




## సి.సి.సి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి....

రామగుండం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : మంచిర్యాల జిల్లా సి.సి.సి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇందిరానగర్ ఏరియా లోని పాత కోళ్ళ ఫారం నందు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసిన రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు. పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని రూ.30,970/- నగదు, 07 సెల్ ఫోన్లు స్వాధీనం. నిన్న రాత్రి రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా సి.సి.సి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇందిరానగర్ ఏరియా లోని పాత కోళ్ళఫారం నందు రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 09 మంది పేకాట రాయుళ్ల ని అదుపులోకి తీసుకొని, 30,970/- రూపాయల నగదు, 07 మొబైల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు...**





1. గుమ్మాడెల్లి భాస్కర్ వయస్సు: 26, ఎ ఎస్ ఆర్ నగర్ , సిసి నస్పూర్, 2. రాజవరపు వెంకటేశ్వర్లు వయస్సు :29,వృత్తి బ్రిక్స్ ఓనర్ ,నియర్ అధిపరాశక్తి టెంపుల్ , నస్పూర్, షిర్కే సీసీసీ నస్పూర్ ,3. తిప్పని సందీప్ వయస్సు: 29.వృత్తి ఆటో డ్రైవర్, 3-113, తీగలపహాడ్ , విల్లెజి శ్రీరాంపూర్, 4.ముద్దసాని.సదానందం వయస్సు :47 వృత్తి డ్రైవర్, ఎ ఎస్ ఆర్ నగర్, సి సి సి నస్పూర్, 5.దుర్గం .శ్రీనివాస్ వయస్సు:40, వృత్తి: కూలి, సిసిసి కార్నర్ రాంనగర్ 6.ఎల్క శ్రీధర్ వయస్సు: 38 వృత్తి. బిజినెస్ మంచిర్యాల, 7.ముద్దంగుల నాగరాజు వయస్సు : 40 ,వృత్తి : బిజినెస్ . రైతు కాలనీ , సీసీసీ నస్పూర్ , 8.బోగే రమేష్ వయస్సు: 38,వృత్తి: ఎలక్ట్రీషియన్ , రాంనగర్ .సీసీసీ నస్పూర్,9.మాసు రాయాలింగు వయస్సు: 54, : అగ్రికల్చర్. శ్రీశ్రీ నగర్, మంచిర్యాల.వృత్తి: కోళ్ల ఫారం యజమాని 9మంది పేకాట రాయుళ్లను, స్వాధీనం చేసుకున్న నగదు రూ" 30,970/-, ఏడు మొబైల్స్ , పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం సీసీ నస్పూర్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

## రుణాల రీషెడ్యూల్‌లింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-వినియోగ రుణాలు, కొత్త మూలధన రుణాలూ పొందేందుకు వీలు

-బాధితులు త్వరితగతిన బ్యాంకులకు దరఖాస్తులు సమర్పించాలి

-రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు బ్యాంకులు ముందుకొచ్చి కల్పించిన రుణాల రీషెడ్యూలింగ్ సౌకర్యాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని.. వినియోగ రుణాలు, కొత్త మూలధన రుణాలూ పొందేందుకు వీలున్న నేపథ్యంలో బ్యాంకులకు దరఖాస్తులు సమర్పించాలని రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. గురువారం లీడ్ బ్యాంక్ యూబీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. బ్యాంకర్లు, బీమా



సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముంపు ప్రభావంతో కష్టాల్లో ఉన్న బాధితులకు భరోసా కల్పించేలా, విశ్వాసం పెంపొందించేలా బ్యాంకులు విజయవాడలోని 179 సచివాలయాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సేవలందించాలని కోరారు. ఏడాది మారటోరియంతో రుణాల రీషెడ్యూలింగ్‌తో పాటు ముంపుబారిన పడిన గ్రౌండ్‌ఫ్లోర్ కుటుంబాలకు రూ. 50 వేలు, మొదటి, ఆపై అంతస్తుల్లో ఉన్న కుటుంబాలకు రూ. 25 వేల వినియోగ రుణాలు మంజూరు చేయొచ్చన్నారు. అదే విధంగా ఈ రుణాలకు మూడు నెలల మారటోరియం, 36 నెలల రీపేమెంట్ పీరియడ్ వర్తిస్తుందన్నారు. చిన్న వ్యాపార, వాణిజ్య సంస్థలకు తమ అవసరాలకు అనుగుణంగా పెట్టుబడికోసం కొత్త రుణాలు కూడా మంజూరు చేయొచ్చన్నారు. సహజ విపత్తు ప్రభావిత జిల్లాకు ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం అందించాల్సిన అన్ని సహాయసహకారాలనూ అందించేందుకు బ్యాంకర్లు కృషిచేయాలన్నారు. బల్క్ మెసేజ్‌లతో పాటు నేరుగా కూడా మాట్లాడి బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకునేలా వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ప్రోత్సహించాలని, చేయిపట్టి నడిపించాలని సూచించారు. నీట మునిగిన గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు చొప్పున, మొదటి, ఆపై అంతస్తుల్లోని ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పరిహారాన్ని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని.. దీనికితోడు రుణాల రీషెడ్యూల్, వినియోగ, కొత్త రుణాల మంజూరు చేయడం ద్వారా బాధితులను కష్టాల నుంచి గట్టెక్కించవచ్చని పేర్కొన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ కేంద్రం విజయవంతమైన నేపథ్యంలో ఇదే తరహాలో ప్రత్యేక బ్యాంకింగ్ సేవల ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటుచేయడం జరుగుతోందని జె.నివాస్ తెలిపారు.

**త్వరితగతిన క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్:**

వరద ప్రభావంతో దాదాపు 48 వేల వాహనాలు దెబ్బతిన్నాయని.. నష్టం వాటిల్లిన ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఇప్పటికే పరిహారం ప్రకటించడం జరిగిందని.. ఇదే విధంగా ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందన్నారు. చిన్నచిన్న రిపేర్లు అవసరమైన వాటిని బాగుచేయించే ప్రక్రియ రెండు, మూడు రోజుల్లో పూర్తవుతుందన్నారు. ఎంఎస్ఎంఈలకు సంబంధించి అన్ని విధాలా అవసరమైన సహాయసహకారాలు అందించడం జరుగుతోందని నివాస్ తెలిపారు.

**సమష్టి కృషితో బాధితులకు చేయూతనందించాలి: కలెక్టర్ డా. జి.సృజన**

వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అధికార యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తోందని, దీనికి బ్యాంకులు కూడా తోడై సమష్టి కృషితో బాధితులకు చేయూతనందించాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. డీసీసీ, ఎస్ఎల్‌బీసీ వరుస సమావేశాలు, ముఖ్యమంత్రి మార్గనిర్దేశనం తదితరాలతో ప్రాథమికంగా ఖరారైన నిర్ణయాలను సమర్థవంతంగా అమలుచేసేందుకు బ్యాంకర్లు కృషిచేయాలని కలెక్టర్ సృజన కోరారు. బీమా సంస్థలకు అందిన క్లెయిమ్‌లు, సెటిల్‌మెంట్‌లో పురోగతి తదితర అంశాలపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, వివిధ బ్యాంకులు, బీమా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన

-ఐదేళ్ల వైసీపీ అరాచకం నుంచి.. రూ.5కే కడుపు నింపే స్థితికి

-ఇది మంచి ప్రభుత్వం' నినాదంతో వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రచారం

-ఈ నెల 20 నుంచి 'ఇది మంచి ప్రభుత్వం' నినాదంతో ఆరు రోజులపాటు ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలుస్తాం

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చి వంద రోజుల వుతున్న సందర్భంగా ఈ నెల 20 నుంచి 'ఇది మంచి ప్రభుత్వం' నినాదంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఆరు రోజులపాటు ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలవనున్నామని ఎన్టీఆర్ జిల్లా నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం తొలి వందరోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాన్ని, చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాల్ని వారికి వివరిస్తామన్నారు. ఆరు ముఖ్యమైన అంశాలతో కరపత్రాన్ని రూపొందించారని, ప్రభుత్వ లోగోతోనే కరపత్రాన్ని సిద్ధం చేశారన్నారు. "సంక్షోభంలోనూ సంక్షేమం సాధించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి వంద రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం" అని పేర్కొ న్నారు. ప్రస్తావించిన ఆరు ముఖ్యాంశాలు

**16,437 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించడం ద్వారా నిరుద్యోగ యువతకు అండ**

పింఛను మొత్తాన్ని ఒకేసారి రూ.1000 పెంచి... రూ.4వేలు చేయడంతో పాటు, ఎన్డీయే అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో ఒక్కొక్కరికీ రూ.7 వేల చొప్పున అందజేశాం. ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేశాం. దేశంలోనే ఇదో తిరుగులేని సంక్షేమ చరిత్ర. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు బకా యిలు రూ.1,674.47 కోట్లు చెల్లించి అన్నదాతను ఆదుకున్నాం. స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశాం. పేదలకు పూటకు రూ.5కే ఆకలి తీర్చే 100 అన్నక్యాంటీన్లను పునఃప్రారంభించాం. 'ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాం. విజయవాడ నగరం వరదల్లో విలవిల్లాడుతున్నప్పుడు చంద్రబాబు పది రోజులపాటు బస్సులోనే ఉంటూ, నిద్రాహారాలు మాని ప్రజల్ని ఓ తండ్రిలా కాపాడారు. తాను పది రోజులు బస్సులోనే పడుకొని పనిచేసి ఆదర్శంగా నిలిచారు. ఆయన శ్రమ రాష్ట్రం లోపలా... బయటా అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందిందని తగిరాల సౌమ్య ఈ సందర్భంగా వివరించారు.

## వరద బాధితులకు డ్వాక్రా మహిళల చేయుత

-బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు రూ.60వేల చెక్కును అందించిన డ్వాక్రా మహిళలు

-దేశంలో ఏ నాయకుడు చంద్రబాబు మాదిరిగా విపత్తుల సమయంలో ఇలా స్పందించిన దాఖలాలు లేవు

-నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ డ్వాక్రా సంఘాల మహిళలు సేకరించిన మొత్తాన్ని గురువారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారన్నారు. వారు సేకరించిన మొత్తం రూ.60వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్ రూపములో అందజేశారు. సామాజిక దృక్పథం కలిగిన మహిళలను ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య అభినందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, విపత్తు సమయంలో ఏడుపదుల వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చొరవ, సమయస్ఫూర్తి అద్భుతమని ప్రశంసించారు. కలెక్టరేట్‌లో 9 రోజులపాటు బస్సులోనే ఉంటూ అధికారులను చంద్రబాబు పరుగులు పెట్టించారని అన్నారు. వరదలో చిక్కుకుపోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నహస్తం అందించారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, నీరు, పాలు అందించారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పాలన దక్షత వరద బాధితులను విపత్తు నుంచి గట్టెక్కించిందని చెప్పారు. తాను ఎప్పుడు ఇలాంటి విపత్తు చూడలేదన్నారు. దేశంలో ఏ నాయకుడు చంద్రబాబు మాదిరిగా విపత్తుల సమయంలో ఇలా స్పందించిన దాఖలాలు లేవని తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ, మండల పార్టీల కూటమి నేతలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన దేవస్థానం సిబ్బంది.



పొన్నూరుసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా ప్రధాన గ్రామంలో ని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము అర్చకులు ,వేద పారాయనదారులు కలిసి రూ. 74,116 వేలు గురువారం పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారి కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన స్థానాచార్యులు, ఉపప్రధాన అర్చకులు, అర్చకులువేద పారాయణ దారులు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామానికి చెందినపాండురంగరెడ్డి ని లలిత హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,: శంకర్పల్లి సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని లింగంపల్లిగ్రామానికి చెందిన తన అనుచరుడు పాండురంగరెడ్డి శంకర్పల్లి లలిత హాస్పటల్లో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూచికిత్స పొందుతూన్నాడు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం అనుచరుడు అయినటువంటి పాండంగ రెడ్డి హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని గురువారం శంకర్పల్లి మండల కేంద్రంలోని లలిత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పాండురంగారెడ్డి ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదాల్చి హాస్పిటల్ సిబ్బంది డాక్టర్లతో చర్చించి ఉన్న సమస్యల గురించిచికిత్స పొందుతున్న పాండురంగ రెడ్డి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు గాలయ్య నారేగూడ గ్రామానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహీత బి. శివరాజ్, కరుణాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ,





పటాన్చెరువు నియోజకవర్గం, **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** పండగ సాయన్న స్పూర్తి తో ముందుకు వెళ్దాం.. మీరు ముందుండి నడిపించండి.. వచ్చే నెల 21 న మహబూబాబాద్ లో పండగ సాయన్న విగ్ర హావిష్కరణ.. 25 వేల మందితో ముదిరాజ్ ల సింహ గర్జన..ముఖ్య అతిథిగా హాజరుకావాలని నీలం మధును ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు.. పండగ సాయన్న స్ఫూర్తితో ముదిరాజులంతా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ముదిరాజుల ఐక్యత, రాజకీయ ఎదుగుదల కోసం కృషి చేస్తున్న నీలం మధు ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించాలని మహబూబాబాద్ జిల్లాలోని పాలకుర్తి,డోర్నకల్,మహబూబాబాద్ అసెంబ్లీ నియోజికవర్గాల ముదిరాజ్ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు నీలం మదుకు విజ్ఞప్తి చేశారు. వచ్చేనెల 21న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం తో పాటు,ఎన్టీఆర్ స్టేడియంలో 25 వేల మందితో ముదిరాజ్ సింహ గర్జన సభ ముఖ్యఅతిథిగా హాజరుకావాలని నీలం మధును మహబూబాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సాయన్న స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నీలం మధు ముందుండి నడిపించడంతో పాటు ముదిరాజుల రాజకీయ ఐక్యత మరియు రాజకీయ అవకాశాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పండగ సాయన్న జయంతి సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మొదలైన పండగ సాయన్న విగ్రహా ఏర్పాటుకు కొనసాగింపుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్,కాటా భాస్కర్, రంజిత్,కరుణాకర్, కొత్తూరు రమేష్,అలువాల సోమయ్య,పిట్టల ధనుంజయ్,ఎదరబోయిన సూరయ్య,దుండి వెంకటేశ్వర్లు,గుండా వెంకన్న ,మల్లం యాకయ్య,సాదు రాములు,శీలం సత్యనారాయణ,గడ్డం ఉప్పలయ్య,అలువాల శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత యోగ క్లాసులు నిర్వహణ ...

# యోగ గురూజీ గాడిపర్తి సీతారాం.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** నందిగామ ముండలం, మునగచర్ల గ్రామంలో విద్యార్థులకు యూనివర్సల్ యోగ సెంటర్ యోగా గురూజీ గాడి పర్తి సీతారామారావు ఆధ్వర్యంలో ఉచితంగా యోగా క్లాసులు నిర్వహించారు . ఈ సందర్భంగా యోగా గురూజీ సీతారాం మాట్లాడుతూ యోగా అభ్యాసం విద్యార్థుల జీవితాలను ఎలా సానుకూలంగా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలన్నారు. మానసిక స్పష్టతను పెంచడం నుండి శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడం వరకు, యోగా విద్యార్థులకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుందని తెలిపారు. యోగా భ్యాసం లో నిమగ్నమవ్వడం వల్ల విద్యార్థుల జీవన నాణ్యత మెరుగుపడుతుందని మరియు బిజీ అకడమిక్ షెడ్యూల్ తో వచ్చే ఒత్తిడి మరియు ఆందోళన నుండి విరామం లభిస్తుందని యోగా అనేది శరీరం మరియు మనస్సు కలిసి పనిచేయడానికి అనుమతించే పురాతన భారతీయ క్రమశిక్షణ. ఇది విశ్రాంతి, పునరుజ్జీవనం మరియు ఒత్తిడి తగ్గింపును ప్రోత్సహించడానికి,శ్వాస పద్ధతులు మరియు ధ్యానాన్ని మిళితం చేస్తుంది. విద్యార్థుల మానసిక మరియు శారీరక శ్రేయస్సుకు యోగా చాలా అవసరం. యోగా ద్వారా విద్యార్థులు శారీరక, మానసిక ఉల్లాసాన్ని సాధించి, విద్యాపరంగా విజయం సాధిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్ జి ఎఫ్ విద్యార్థులకు పాటల పోటీలు

రేపల్లె **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :**రేపల్లె మండల పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్ జి ఎఫ్ విద్యార్థులకు ఈనెల 23 24 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ వై రమేష్ బాబు తెలియజేశారు గురువారం ఆయన మాట్లాడుతూ అండర్ 14. 17 సంవత్సరాల వయసు కలిగిన వారికి స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాల ఆవరణలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. 23వ తేదీ బాలురకు 24వ తేదీ బాలికలకు పోటీలు జరుగుతాయన్నారు పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా తమ పేర్లను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఆఫ్లైన్ ద్వారా ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ రమేష్ బాబుకు అందజేయాలని తెలియజేశారు దరఖాస్తులను ఈ నెల 21వ తేదీ లోపు అందజేయాలని పేర్కొన్నారు వివరాలకు 99 08 19 55 47 నంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు నాన్న పోటీలు కబడ్డీ కోకో వాలీబాల్ షటిల్ బ్యాట్మెంటన్ చెస్ యోగ తదితర పోటీలు జరుగుతాయని తెలియజేశారు 14 సంవత్సరాల వయసు కలిగిన వారు 1-1-2011 తరువాత 17 సంవత్సరాల వయసు కలిగిన వారు 1-1-2008 తరువాత జన్మించిన వారి ఉండాలని నిబంధనను విధించారు ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

## గత ప్రభుత్వ అక్రమ కేసుల వల్ల కోర్టుల చుట్టూ తిరుగుతున్నా : మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ. సుధాకర్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి**సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :**వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్థ. సుధాకర్ రెడ్డి పై గత ప్రభుత్వం అక్రమంగా 21 కేసులు నమోదు చేసింది.. ఈ సందర్భంగా ఈరోజు వికారాబాద్ జిల్లా కోర్టుకు హాజరైనారు, ఇందులో జిల్లా కోసం ఉద్యమించిన సమయంలో కొన్ని కేసులు మరియు గృహనిర్బంధం, కలెక్టరేట్ ముట్టడి, ఆర్టీసీ కార్మికులు ధర్నాకు మద్దతు వంటి కేసులు నమోదు చేసారు...వికారాబాద్ జిల్లా సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సుధాకర్ రెడ్డి నేడు జిల్లా కల సాకారం అయినప్పటికీ కోర్టుల చుట్టూ తిరగవలసిన పరిస్థితి... జిల్లా లో ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడిపై లేనన్ని కేసులు సుధాకర్ రెడ్డి పై నమోదు చేసి వేధించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం.....ఈ విషయం పై అతి త్వరలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ని మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి గత ప్రభుత్వం జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేయాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఓటర్ల జాబితా



హుజురాబాద్ నియోజకవర్గం **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితా ల పై ఈ రోజు జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయం లో అన్ని రాజకీయ పార్టీల తో ల తో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో వార్డు వారీగా తయారు చేసిన ఓటర్ల జాబితా గురించి వివరించడం జరిగినది. ఈ సమావేశం లో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దళిత కుటుంబం పై అధికారుల వేధింపులు ఆపాలి

### ఆత్మకూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు దళిత సంఘాల ఆందోళన



ఆత్మకూర్ వనపర్తి జిల్లా**సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** దళిత లింగన్న కుటుంబంపై అధికారుల వేధింపులు ఆపాలని ఆత్మకూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరులో లింగన్న నివాసం ఉంటున్న ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ వేధింపులు ఆపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యనుముల సోంబాబు, నాయకులు మాసన్న. జానకి రాములు కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎస్.అజయ్ డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు.ఎ రవీందర్ సిపిఐ మండల కార్యదర్శి రాబర్ట్ సిపిఐ (మాస్ లైన్) పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్ సిపిఎం మండల కార్యదర్శి ఎస్. రాజు, డిమాండ్ చేశారు.ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ హెూలియా దాసరి కుటుంబానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన లింగన్న ఆత్మకూరులోని సంజయ్ కాలనీ పరిమిల కాలనీ సరిహద్దులో గత 40 సంవత్సరాల క్రితం గుడిసె వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు ఈ పరిస్థితుల్లో గత సంవత్సర కాలం నుండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు గారు తహసిల్దార్ రాజుగారు ప్రైవేట్ వ్యక్తుల ధనవంతుల ఆస్తులను కాపాడడానికి అండగా ఉంటూ నివాస స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ మున్సిపల్ సిబ్బందితో నివాసముంటున్న గుడిసెను తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ఆపాలని దళిత కుటుంబాన్ని వేధింపుల నుండి రక్షణ కల్పించాలని దళితుడైన లింగన్న కు అదే స్థలంలో అనుమతులు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసుకొనుటకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది లింగన్నను అలా నే వేధిస్తే దళిత సంఘాలు కుల సంఘాలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో లింగన్న కుటుంబానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని లింగన్నకు న్యాయం జరిగే వరకు. పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు కావున తాసిల్దార్ కమిషనర్ లు స్పందించి సహకరించి ఆ స్థలానికి లింగన్నకు అన్ని హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆత్మకూరు చెరువుమరియు ప్రభుత్వ 10% ల్యాండ్ లను ఆక్రమించుకొని నిర్మాణాలు చేసిన వారిని వదిలి పేద దళిత కుటుంబానికి చెందిన కుటుంబ పై వేధింపులు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు విమర్శించారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ తాసిల్దారు లింగన్న ఇంటికి అసైన్మెంట్ నెంబర్ ఇచ్చి మున్సిపల్ రికార్డులో యజమాని హక్కు పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బిజెపి నాయకులు చేసినటువంటి వ్యాఖ్యాలను ఖండిస్తూ, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై రాస్తారోకో ,కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం....



రామగుండం **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఢిల్లీ బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీవిందర్ సింగ్, శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ రాహుల్ గాంధీ పైన నాలుక కోస్తామని చంపుతామని బిజెపి నాయకులు చేసినటువంటి వ్యాఖ్యాలను ఖండిస్తూ, గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో , కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, హాజరై మాట్లాడుతూ. భారతదేశంలో అగ్రనేత ప్రజా సమస్యలే గేయంగా పనిచేస్తూ జో డోయాత్ర ద్వారా దేశమంత పర్యటించి ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాహుల్ గాంధీ పైన చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ, నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అన్ని పార్టీల మన్ననలు పొందుతున్నాడు అలాంటి నాయకుని పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉ రుకునే ప్రసక్తే లేదని, బిజెపి నాయకుల ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ప్రతిపక్ష నేతగా 10 సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ప్రభుత్వాల దృష్టికి ,అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు వలె పనిచేసే రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అంతేకాకుండా తీవ్ర వ్యాఖ్యలు చేసినటువంటి వారిపైన చర్యలు తీసుకోవాలని దీనికి బాధ్యత వహిస్తూ, హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, రవికుమార్, పాత పెల్లి ఎల్లయ్య, మారెల్లి రాజిరెడ్డి, దీటి బాలరాజు, బొమ్మక రాజేష్, పెద్దెల్లి ప్రకాష్ కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, గట్ల రమేష్, దాసరి సాంబమూర్తి, యాకూబ్, దాసరి విజయ్, బాల రాజ్ కుమార్, కౌతమ్ సతీష్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయరాజ్, ఆదెపు రవి, మాలెం మధు, హనుమ సత్యనారాయణ, గుండేటి శంకర్, తిరుపతి రెడ్డి, గుమ్మడి రవి, గడ్డం శేఖర్, కంకణాల రాజు, సాయి, బొంతల లచ్చన్న, మోహిద్ సన్ని, ఉల్లంఘిల రమేష్, బాబు మియా, గడ్డం శీను, సతీష్ గౌడ, వరలక్ష్మి, శాంత కుమారి, పద్మ, అల్లి శంకర్, తిరుపతి రెడ్డి, గోవర్ధన శాస్త్రి, కుంట సది, దామక పవన్, ప్రసాద్, సుంకరి సంతోష్, గఫూర్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన దయంగా జమ్మికుంట మున్సిపాలిటీ



హుజురాబాద్ నియోజకవర్గం **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు పరిసర ప్రాంతాలలో ఇటీవల జరిగిన గణపతి నిమర్జన ప్రాంతంలో ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లు,పువ్వుల దండలు, కొబ్బరి చిప్పలు మరియు ఇతర చెత్తను తొలగించడం జరిగింది.మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ మాట్లాడుతూ నాయిని చెరువు పరిసర ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో మాల మూత్ర విసర్జన చేసినట్లయితే జరిమానా తో పాటు చట్టపరమైన చెర్యలు తీసుకోబడునని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యాలయాలలో ప్లాస్టిక్ వస్తువుల నిషేధం....

### స్టీల్ వస్తువులు కొనుగోలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు.....



రామగుండం **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** పెద్దపల్లి జిల్లాలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్లాస్టిక్ వస్తువులు ఇకనుండి వాడవద్దని నిర్ణయించారు. జిల్లాలో 266 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రతి గ్రామ పంచాయతీకి ఎవరైనా అధికారి వచ్చినప్పుడు, లేదా గ్రామ సభలు జరిగినప్పుడు టీ త్రాగడానికి ప్లాస్టిక్ కప్పులు, గ్లాసులు, ప్లేట్లు,చెంచాలు వంటి ప్లాస్టిక్ వస్తువులు వాడుతూ ఉంటారు. ఈ క్రమంలో ఇటీవల పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ)గా విధులు చేపట్టిన వీర బుచ్చయ్య నూతన మార్పుకు శ్రీకారం చుట్టారు. ఆయన ఆదేశాలతో మంథని, పెద్దపెల్లి డీ.ఎల్.పీ.ఓ లు కొమ్మెర సతీష్ కుమార్, వేణుగోపాలులు తమ పరిధిలోని గ్రామ పంచాయితీ కార్యాలయాలు ప్లాస్టిక్ వస్తువుల బదులు, స్టీల్ వస్తువులను కొనుగోలు చేయుంచు చున్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఈ విధానం అమలు చేయాలని అధికారులు ఆదేశించడంతో, పంచాయితీ కార్యదర్శులు స్టీల్ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. ఇకనుండి ఏ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్లాస్టిక్ వస్తువులు కనిపిస్తే, గ్రామ పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు నిర్ణయించారు.

## బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ వారి గణనాధుని దర్శించుకున్న...

### -మున్నంగి కిరణ్ రెడ్డి..



కుత్బుల్లాపూర్ **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ కాలనీ లో బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ కమిటీ ఆహ్వానం మేరకు విగ్నేశ్వరుని దర్శించుకున్న మున్నంగి కిరణ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కిరణ్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని యొక్క ఆశీస్సులు తెలంగాణ ప్రజల పై ఉండాలని, అందరూ నిండు నూరేళ్లు చల్లగా ఆ భగవంతుడు చూడాలని మనస్ఫూర్తిగా గణనాథుని వేడుకుంటునాన్నని తెలిపారు..బజరంగ్ సేన యూత్ సభ్యులు, కాలనీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేటట్లు రాజకీయ పార్టీలు సహకరించాలి: ఎంపీడీవో



అమరచింత వనపర్తి జిల్లా**సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :**స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేటట్లు రాజకీయ పార్టీలు సహ కరించాలని అమరచింత ఎంపిడివో శ్రీనివాసులు కోరారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఓటరు జాబితాలో సవరణ కోసం ఈనెల 21 వరకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. తప్పులున్న అలాగే ఒక వార్డులో నుండి ఇంకొక వార్డుకు లేదా, వేరువేరుగా రెండు వార్డుల్లో ఒకే పేరు నమోదైన సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు నాయకులు కేజీ మహేందర్ రెడ్డి, హరీష్, అజయ్, అబ్రహం, కె. రాజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఓటరు సవరణ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాలలో ఓటర్లకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎంపీడీవోకు తెలిపారు.

# సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు....

### -సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు....



రామగుండం **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** రామగుండం లో సీతారాం ఏచూరి చిత్ర పటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నాంసాని. శంకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రామాచారి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ,విద్యార్థి దశనుండే వామపక్ష భావాలకు ఆకర్శితుడై ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం జాతీయ నాయకునిగా ఎదిగి మార్క్సిస్టు మేధావిగా గుర్తింపు పొంది, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మార్క్సిజం, లేనినిజం వర్తింప జేయడానికి ఎన లేని కృషి చేశారు.మూడు సార్లు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి గా పనిచేసారు.మన దేశానికి మార్క్సిజం, లేని నిజం వర్తింపజేసి అభివృద్ధి ఏనలేని లేని కృషి చేశారు. వారి మరణం కమ్యూనిస్టు ఉద్యమం కు తీరని లోటని పేర్కొన్నారు. ఈ దేశంలో దోపిడి రహిత సమాజాన్ని నిర్మించడానికి ,వారి ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడమే మనం వారికి ఇచ్చే నివాలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. రామాచారి, నాంసాని. శంకర్, తుంగపిండి.మల్లేష్, గౌరక్క, గారీ, శ్రీనివాస్, వై. సత్యనారాయణ, మార్త.పోచం, సిహెచ్. రాజు, పాల్గొన్నారు.

## "గ్రీన్ గ్రేస్" పై ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఆరోపణలు నిరాధారం

### గ్రీన్ గ్రేస్ సీఈఓ అంబటి.



పొన్నూరు **సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** పొన్నూరు శాసన సభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ "గ్రీన్ గ్రేస్" ప్రాజెక్ట్ పైన నా పైనా చేస్తున్న ఆరోపణలు నిరాధారమని గ్రీన్ గ్రేస్ సీఈవో అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీన్ గ్రే స్ ప్రాజెక్ట్ పై చేయటమే కాక తన పై వ్యక్తిగతమైన ఆరోపణలు చేయటం సమంజసం కాదని అన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల చేసిన నిరాధార ఆరోపణలపై గుంటూరు నగర ప్రజలకు గ్రీన్ గ్రేస్ ప్రాజెక్టు కస్టమర్లకు కొన్ని విషయాలు తెలియజేయవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. గ్రీన్ గ్రేస్ ప్రాజెక్టు సంబంధించినటువంటి అంశ0లో రాష్ట్ర ప్రభుత్వం నియమనిబంధనలు 'రేరా' ,'రైల్వేశాఖ 'వారి యొక్క నియమనిబంధనలకు పూర్తిగా లోబడి మా గ్రీన్ గ్రేస్ ప్రాజెక్ట్ నిర్మాణ0 చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రీన్ గ్రేస్ ప్రాజెక్ట్ కట్టుబడి ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు పలు దఫాలుగా నగరపాలక సంస్థ అధికారులు తనిఖీలు చేసి ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అక్రమ కట్టడాలు లేవని వారు పేర్కొన్నట్లు అంబటి తెలిపారు. అందులో భాగంగానే గత బుధవారం నగరపాలక సంస్థ అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలో ఖచ్చితంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చేసిన ఆరోపణలపై ప్రత్యక్షంగా మీడియా ముందు మాట్లాడి ధూళిపాళ్ల తప్పుడు ఆరోపణలపై తగిన సమాధానం చెబుతానని గ్రీన్ గ్రేస్ సీఈవో అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు.

## శాశ్వత ఆటో స్టాండ్ సౌకర్యం కల్పించాలి

### సిఐటియు నాయకులు కేశవరావు




కనిగిరి**సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :** కనిగిరి పట్టణంలో ఆటో కార్మికులకు శాశ్వత ఆటోస్టాండ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు డిమాండ్ చేశారు. కనిగిరి లోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆటో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆర్డిఓ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కేశవరావు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఆటో స్టాడ్ ఏర్పాటుకు చొరవ చూపాలని అన్నారు. స్పందించిన ఆర్డిఓ ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు యు పిచ్చయ్య,బాల కాశయ్య, చిన్న, రమణయ్య, నారాయణ సిఐటియు నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో స్వచ్ఛతా హీ సేవాలికార్యక్రమం



ఆమదాలవలస పట్టణంసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : పరిది బి ఆర్ నగర్ లో ఉన్న అమరావతి పార్కు లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు పరిసర పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు .అలాగే పార్కులను సుందరంగా తీర్చిదిద్దుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ అన్నారు. ఈ కార్య క్రమం లో మున్సిపల్ అధికారులు పట్టణ నాయకులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ఆమదాలవలస సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సి ఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను ) అన్నారు. గురువారం పురపాలక సంఘ పరిధిలోని ఐదవ వార్డు పరిధిలోని అక్కివలస లో స్వయం సహాయక సంఘ సభ్యులకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకొని పొదుపు చేయాలని అన్నారు. ఫలానా బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఎవరైనా ఫోన్ చేసి ఏటీఎం పిన్ కార్డు బ్యాంకు ఎకౌంటు వివరాలను అడిగితే అటువంటి వారికి వివరాలు చెప్పవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు ఎవరు చరవాణి కి ఫోన్లు చేసి వివరాలు అడగరని తెలిపారు. ఏటీఎం కార్డు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. డిజిటల్ పేమెంట్స్ గురించి వివరిస్తూ నగదు రహిత లావాదేవీలను కొనసాగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకాన్ని 18 నుండి 50 సంవత్సరాల లోపు వారికి వర్తిస్తుందని సంవత్సరానికి 436 రూపాయలు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఎవరైనా సహజ మరణం పొందితే 2 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలు లోపు వయసు వారికి వర్తిస్తుందని సంవత్సరానికి ?20 ప్రీమియం చెల్లించాలని ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే రెండు లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్మెన్ టోల్ ఫ్రీ నెంబర్ 14448 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిఒ కె. వినోద్ ఆర్పీలు లక్ష్మీ కామేశ్వరి, జయలక్ష్మి సిఎఫ్ఎల్ కో ఆర్డినేటర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వి.ఓ. వారీగా 100 రోజుల ప్రగతిపై సమీక్ష.



ఆమదాలవలస..సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : కొత్త ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వి.ఓ.(గ్రామ సంఘం) వారీ ప్రగతిని సమీక్షిస్తున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గురువారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఏం.ఏం. ఎస్. ప్రెసిడెంట్ తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సిబ్బంది క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వో.ఏ. ల తో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో ఉదయం 5 గంటల నుంచే ప్రారంభించి బాధ్యతగా ఒక్కరోజులో పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని గ్రామ సంఘం వారీ సమీక్షించారు. మహిళా సంఘాల సభ్యులకు పొదుపు అప్పుల వినియోగం, బ్యాంకుల ద్వారా సంఘ సభ్యురాలికి వ్యక్తిగతంగా జీవనోపాధి కార్యక్రమాలకు ఇస్తున్న ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ రుణాలు ప్రగతిని సమీక్షించి , ప్రతి గ్రామ సంఘంలో కనీసం పదిమందికి ఇప్పించాలని కోరారు. పి.ఎం. ఈ. జి.పి. మరియు పి.ఎం.ఫ్.ఎం.ఈ., ముద్ర, స్వయంసిద్ధి, నారీ శక్తి, తదితర రుణాలను



అర్హత గల సంఘ సభ్యులకు వ్యక్తిగతంగా ఇప్పించి వారి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని కోరారు. మహిళలు ఉత్పత్తి చేస్తున్న ప్రోడక్ట్ లను మార్కెటింగ్ చేసుకునేందుకు ఓ.ఎన్. డి. సి. (ఆన్లైన్ డిజిటల్ కామర్స్) లో రిజిస్ట్రేషన్ చేయించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. షెడ్యూల్ కులాలు, తెగల వారికి ఉన్నతి పథకం ద్వారా రుణాలు మంజూరు చేయించాలన్నారు. శ్రీనిధి బ్యాంకు ద్వారా మహిళా సంఘాలకు పెట్టుబడి రుణాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, శ్రీనిధి మేనేజర్ ఉదయ్, క్లస్టర్ కోఆర్డినేటర్లు రామప్పడు, సుభద్ర రమణ ,చంద్రరావు, తోపాటు వి.వో.ఏ.లు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ తెలంగాణా సేవా భవన్‌లో నిర్వహించిన హిందీ పక్రియ...



రామగుండం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ఎన్టీపీసీ తెలంగాణాలో హిందీ పఖ్వాడా ఆధ్వర్యంలో నిర్వహించబడిన నోటింగ్, డ్రాఫ్టింగ్ పోటీలు హిందీ పఖ్వాడా క్రింద ఉన్న ఉద్యోగులందరికీ సెప్టెంబర్ 19, 2024న ఎన్టీపీసీ తెలంగాణ సేవా



భవన్ లో నోటింగ్ డ్రాఫ్టింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంపత్ కుమార్, రాము జనరల్ మేనేజర్ మెయింటెనెన్స్ పాల్గొనే వారందరినీ మరింత చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించి, 30 మందికి పైగా ఉద్యోగులు తమ అధికారిక పనిలో పాల్గొని చూపించారు. అధికారిక భాష పట్ల వారి నిబద్ధత, స్పందనలో ఉద్యోగులందరికీ , వారి కుటుంబాలకు సాయంత్రం పూట నిర్వహించబడుతుంది.

# “ఒక దేశం-ఒకే ఎన్నిక” దేశ భవిష్యత్తుకు ఒక శుభపరిణామం

## తాజా మాజీ ఎం పి పి చిలుక రవీందర్



చొప్పదండి,సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలపడం మంచి శుభపరిణామమని, జమిలి ఎన్నికలు రెండు విడుతల్లో జరపడం ద్వారా పరిపాలన పరంగా ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రజా క్షేత్రంలో పరిపాలనకొనసాగడానికి అభివృద్ధి చేసుకోవడానికి మంచి విలువైన సమయం సంవృద్ధిగావుంటుందని తాజా మాజీ ఎం పి పి చిలుక రవీందర్ లో పేర్కొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....తరుచుగా ఎన్నికలు జరిపినప్పుడల్లా ఎన్నికలకయ్యే ఖర్చు,అతివిలువైన సమయం పెను భారంగా దేశప్రజలపై పడకుండా కొంత ఆదాకూడ అవుతుందని, మొదటి దశలో పార్లమెంట్ అలాగే అన్నీ అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిపి ఆతర్వాత 100 రోజల వ్యవధిలోపు రెండో దశలో పురపాలక మరియు పంచాయతీల వంటీ స్థానిక సంస్థలన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరపడానికి కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, ఈ జమిలి ఎన్నికలప్రక్రియను ముందుకుతీసుకెల్లడం కోసం కేంద్ర కేబినెట్లో జమిలీ ఎన్నికల తీర్మానాన్ని ఆమోదించి ముందడుగు వేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేసారు.మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ సారథ్యంలోఉన్నతస్థాయి, నిపుణులతో “కోవింద్ కమిటీ” ని ఏర్పాటు చేసిన విషయం మనందరికి తెలిసినదే “కోవింద్ కమిటీ” సిఫార్సు మేరకు కేంద్ర కేబినెట్ ఆమోదించి ఒక దేశం ఒకే ఎన్నిక కు కేంద్రంపచ్చజెండా ఊపడం మంచి శుభపరిణామమని ఆయన అన్నారు.

# జిల్లాల వారిగా ఎస్సి వర్గీకరణ చేయాలి: ఏ చంద్రశేఖర్..



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలి అని మాజీ మంత్రివర్యులు ఏ చంద్రశేఖర్‌లి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు ఏ చంద్రశేఖర్ జండా ఊపి మాదిగల మేలుకొలుపు ప్రతాన్ని డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో మాదిగ సంఘాల వికాస ఆధ్వర్యంలో ఉమ్మడి పది జిల్లాల్లో ప్రస్తుతం 33 జిల్లాలలో ఈ యాత్ర ఉంటుందని ఈ కార్యక్రమనికి దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ సభాదీక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రివర్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని కొన్ని జిల్లాలలో మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం అర్షనీయమని ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. ఈరోజు మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా సంగారెడ్డి పట్టణానికి చేరుకున్న యాత్ర ను ఉద్దేశించి పిడమర్తి రవి గారు మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిథ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మాదిగ ఐక్య కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా ఈరోజు రాత్రి జిల్లా చేరుకుంటుందని ఈనెల 30న బోనగిరిలో ముగింపు సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కోలన్ రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ మల్లికార్జున్ సతీష్ మాదిగ బచ్చలకూర బాలరాజు, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జేగ్రిపోతుల సాయన్న మాదిగ, మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, కళాకారులు మాదిగ పిడమర్తి రాంబాబు, గద్దల రమేష్, వజిత్, గణేష్ కథ తదితరులు పాల్గొన్నారు

# చేనేత కార్మికురాలు ఆకస్మిక మృతి

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మహంకాళి శ్రీనివాసులు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న చేనేత కార్మికురాలు లక్ష్మి బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందింది. భర్త మస్తీపురం కురుమన్న లక్ష్మీ దంపతులు చేనేత కార్మికులుగా జీవిస్తూ తమ ఇద్దరు కూతుళ్లను పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో చేయూత కార్మికురాలు లక్ష్మి ఒక్కసారిగా అస్వస్థత గురైంది. వెంటనే సభ్యులు స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా లక్ష్మి ఆకస్మికంగా మృతి చెందింది. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆ కుటుంబానికి అంత్యక్రియలు కూడా నిర్వహించలేని దీనస్థితిలో ఉంది ఆ కుటుంబం. దిక్కులు చూస్తున్న సమయంలో మేమున్నామంటూ పదవురు దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రముఖ వ్యాపారవేత్త అమరచింత నివాసి మహంకాళి శ్రీనివాసులు మృతురాలి అంత్యక్రియలకు పదివేల ఆర్థిక సహాయాన్ని



అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని మహంకాళి శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పట్టణ ప్రజలు ఉన్నారు. పట్టణ చేనేత కార్మికులు సురేష్, రామలింగం, గాజుల వెంకటేష్, కుర్ని రఘు, సాక నరసింహ, కదదాస్ సతీష్ డ్రైవర్ ఆంజనేయులు మహంకాళి శ్రీనివాసులు అందజేసిన పదివేల రూపాయలను మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# నటుడు ఫిష్ వెంకట్‌కి ఆర్థిక సాయం

## అందజేసిన సూరారం గొల్ల మల్లేష్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : కమెడియన్ విలన్ గా గుర్తింపు సంపాదించుకున్న ఫిష్ వెంకట్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పని లేదు. ప్రస్తుతం ఆయన దయనీయ స్థితిలో ఉన్నారు. ఒకప్పుడు ఎంతో మందికి దానాలు చేసిన ఆయన ఇప్పుడు వేరే వారి దగ్గర చేయి చాచే స్థితిలో ఉన్నారు. అతని పరిస్థితి తెలుసుకున్న సూరారం కాలనీ ఆనంద్ నగర్ కి చెందిన గొల్ల మల్లేష్ వెంకట్‌కు వైద్య, ఆర్థిక సహాయార్థం 50000/- యాభై వేల రూపాయలు ఎస్ ఆర్ కే హాస్పిటల్ కి వెళ్లి ఆర్థిక సాయం అందించారు....ఈ సందర్భంగా ఫిష్ వెంకట్ మాట్లాడుతూ.. “నా కష్టాన్ని తెలుసుకుని అడగకుండానే యాభై వేల రూపాయలు సహాయం అందించిన.. గొల్ల మల్లేష్ కి ధన్యవాదాలు. తెలిపారు ఆయన చేసిన ఈ సాయాన్ని ఎన్నటికి మరిచిపోలేనని, ఇందుకు నాతో పాటు నా కుటుంబం ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుందని, ఆ దేవుడి ఆశీస్సులు ఆయన పైన ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను” అని ఫిష్ వెంకట్ చెప్పుకొచ్చారు ఈ కార్య క్రమంలో ఎర్కళ్ రాజు ,అంజి ముదిరాజ్ , బబన్ , విక్రాంత్ పాల్గొన్నారు......

# కాకుమాను మండలములో అసైన్ మెంట్ భూములు పునఃపరిశీలన



కాకుమాను సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : మండలములో ప్రభుత్వ ఆదేశముల మేరకు అసైన్ మెంట్ భూములు కొరకు ప్రతిపాదనకు పంపబడిన 21 రెవిన్యూ రికార్డ్స్ ను పునఃపరిశీలన కొరకు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ గురువారం కాకుమాను మండలం తహశీల్దారు కార్యాలయమునకు విచ్చేసి తహశీల్దారు బి.వెంకట స్వామి , సబ్ రిజిస్ట్రార్ వి. నీరజ , మండల సర్వేయర్ బి. శ్రీనివాస రావు మరియు గ్రామ రెవిన్యూ అధికారులతో సంభందింత రికార్డులను పరిశీలించటమైనది. తదుపరి కొమ్మూరు గ్రామములో అసైన్ మెంట్ చేయబడిన పట్టాదారుల భూములను పరిశీలించి వారితో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నసమారాధన

## భారీగా తరలివచ్చిన స్థానిక భక్తులు ప్రజలు



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక నైన్టీనైన్ బిల్డింగ్స్ ఏరియాలో వినాయక చవితి పర్వదినాన్ని పుర స్కరించుకుని గణేష్ ఉత్సవ కమిటీ వినాయక విగ్రహాన్ని నిలుపడం జరిగింది తొమ్మిది రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం సమయంలో భజనలు కీర్తనలు పాడతారు సోమవారం నిమజ్జనం చేయడం జరిగింది ఈ సందర్భంగా బుధవారం 11గం.నుండి ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బొదిరెడ్డి త్రిమూర్తులు,బివిఎస్ఎన్ గుప్తా,పల్లా వెంకట సత్య అప్పారావు,వాడపల్లి మురళీకృష్ణ,ముచ్చుకర్ల సురేష్,చిన్న మూర్తి,జెండా మూర్తి,మువ్వల సురేష్,గిలాద్ లక్ష్మణ్,మాడా శ్రీనివాస్,పోలిన సత్యనారాయణ,మల్లివలస వేణు,బలబద్రపు రాజు,వంశీ రాజు,స్థానిక భక్తులు,కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# కృష్ణాపురంలో అంగరంగ వైభవంగా వినాయకుడి నిమజ్జనం



టి నరసాపురం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో గ్రామ ముత్యాలమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో వినాయక స్వామి వారు నవరాత్రులు ముగించుకొని భారీ ఊరేగింపుతో కోలాటం కోలాహాలతో తీన్మార్ డీజే స్టెప్పులతో నిమజ్జనానికి బయలుదేరి మక్కి నా వారి గూడెం. గౌరీ శంకరపురం. కొల్లి వారి గూడెం శ్రీనివాసపురం గ్రామాల మీదుగా ఊరేగిస్తూ రాళ్లచెరువులో స్వామివారిని నిమజ్జనం చేశారు. అంగరంగ వైభవంగా అన్నసంతర్పణ కార్యక్రమాలు చేశారు, ప్రతి సంవత్సరం కూడా ఈ గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటారు, వినాయక ఉత్సవ కమిటీ మేళతాళాలతో భజనలతో భక్తి కీర్తనలతో కుటుంబ సభ్యుల పిల్లాపాపలతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంటారు, ఈ కార్యక్రమంలో.భూక్యా వేణుగోపాల్. ధరావత్ రవి. లావుడియా చంటి. ధరావత్ సోమేశ్వరావు. జరబల గాంధీ. ధరావత్ విజయ్ జరబల రమేష్. లావుడియా నాగ. తేజవత్ ప్రసాద్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ ను కలిసి బాలినేని

## ప్రకాశంలో వైసీపీకి గడ్డుకాలమే



ప్రకాశంసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను మాజీ మంత్రి వైసీపీ మాజీ ప్రకాశంజిల్లా అధ్యక్షులు బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం పవన్ కళ్యాణ్ ను కలిచారు.వైసీపీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘోరపరాజయంపాలైన తరువాత పార్టీకి బాలినేని దూరంగాఉంటూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన అందరు ఊహించినవిధంగా జనసేనపార్టీలో చేరెందుకు సుముఖంచేసుకున్నారు. అందులో భాగంగా బాలినేని పవన్ కళ్యాణ్ ను కలవడం జరిగిందని ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉంటే వైసీపీ ఆవిర్భవం నుండి జిల్లాలో పెద్ద దిక్కుగా ఉన్న బాలినేని నేడు ఆపార్టీకి దూరం కావడంతో పార్టీ కార్యకర్తలు జిర్నించుకోలేక పోతున్నారు.అంతే కాదు అయన లేని లోటు పార్టీకి ఎవరుపూడ్చలేరని సమాచారం. ఈయన బాటలో జిల్లాలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే జరిగితే వైసీపీకి జిల్లాలో గడ్డుకాలం ఏర్పడేపరిస్థితి లేకపోలేదు

# స్వచ్ఛందసంస్థల సహకారంతో పనిచేసే ప్రతి పాఠశాల అభి వృద్ధియే లక్ష్యం.

## -హెచ్.ఎం. భవనం బద్రి రెడ్డి

## -హైస్కూల్ ఆవరణలో హ్యాం డ్ వాష్ స్టేషన్ ప్రారంభం



వేటపాలెం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : స్వచ్ఛంద సంస్థల ఆర్థి క సహకారంతో, పని చేసే ప్రతి పాఠశాల అభివృద్ధియే లక్ష్యం గా కృషి చేస్తానని, వేటపాలెం మండలం అక్కాయి పాలెం జె డ్పీ హైస్కూల్ హెచ్.ఎం. భవ నం బద్రి రెడ్డి స్పష్టం చేశారు. అక్కాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవనం బద్రి రెడ్డి, తన తల్లిదండ్రులు స్వర్గీయ భవనం వెంకటేశ్వరరెడ్డి, రత్త మ్మల జ్ఞాపకార్థం, చెల్లించిన మార్జిన్ మనీ, ఐ.టి.సి అను బంధ సంస్థ ఫినిష్ సొసైటి చీరా ల బ్రాంచి వారి ఆర్థిక సహకా రంతో, మధ్యాహ్న భోజనం స మయంలో విద్యార్థులు చేతు లు, ప్లేట్లు శుభ్రం చేసుకోవడా నికి, నూతనంగా నిర్మించిన 6 కుళాయిలతో కూడిన హాండ్ వాష్ స్టేషన్ ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫినిష్ సొసైటి ప్రాజెక్టుమేనేజర్ రాజా, విద్యార్థులతో కలిసి ప్రారంభిం చారు. స్వచ్ఛంద సంస్థల ఆర్థిక సహకారంతో, నేను పని చేసిన ప్రతి పాఠశాలలో, విద్యాభివృ ద్ధికి అనేక కార్యక్రమాలు చేప ట్టడం జరిగిందని హెచ్.ఎం. బద్రి రెడ్డి తెలిపారు. విద్యార్థు లు అందరూ క్రమశిక్షణతో బా గా చదివి, ఉన్నత స్థాయికి ఎ దగాలని అన్నారు. ఫినిష్ సొ సైటి ప్రాజెక్ట్ టీం లీడర్ రాజా మాట్లాడుతూ,హెచ్.ఎం.బద్రి రెడ్డి, గతంలో ఆది నారాయణ పురం లో, పని చేసిన రోజుల్లో 12 ట్యాప్ లతో అక్కడ హ్యాం డ్ వాష్ స్టేషన్ ను నిర్మించామ ని, విద్యార్థుల అందరు చదు వుతో పాటు, విద్యార్థి దశ నుం డే, సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యమే మ హాభాగ్యమని,తరచూ చేతులు శుభ్రం చేసికోవడం ద్వారా, సం పూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చు న్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసుల రెడ్డి, అనురాధ, బాలసుబ్రహ్మణ్యం, ఖమరున్నిసా బేగం, విద్యార్థు లు పాల్గొన్నారు.

# పెదనందిపాడులో మాదిగల ఆత్మీయ సమ్మేళనం



కాకుమాను సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : పెదనందిపాడు మండల కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మీద మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఈనెల 21న తెనాలిలో జరుగు (చలో తెనాలి) మాదిగల ఆత్మీయ ఆత్మగౌరవ సమ్మేళనం సందర్భంగా పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎంఎస్పీ ఉపాధ్యక్షులు కారుమూరి అంకయ్య మాదిగ, పెదనందిపాడు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెపాగ పాపారావు,వరగాని కైసర్,పాలెపురమేష్, రాజుపాలెపు ఏసుబాబు, అట్లూరి శ్రీనివాసరావు, కారుమూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి - సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి

## బాధితుల నుంచి వినతి పత్రాల స్వీకరణ



నందలూరు,సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :మండలంలోని పలు గ్రామాలలో రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి విస్తృతంగా గురువారం నాడు అన్నమయ్య ప్రాజెక్టు వరద ప్రభావంతో ముంపుకు గురై ప్రాణ, ఆస్తి, పశు నష్టం వాటిల్లిన బాధితుల నుండి గురువారం నందలూరు మండలంలోని పాటూరు సచివాలయం, అరవపల్లి షాదీ ఖానా మరియు లేబక సచివాలయం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి హాజరై దగ్గరుండి వరద సమయంలో అందరూ ఎదుర్కొన్న సమస్యలు తెలుసుకుని, నష్టపోయిన వారికి తగిన న్యాయము జరగాలని, సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి మరియు అధికారులను కోరడం జరిగినది. అనంతరం మేడా విజయ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ అమర్ నాథ్, ఎంపీడీవో సౌభాగ్యమ్మ, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ,పాటూరు సర్పంచ్ మోహన్ రెడ్డి బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా



బాధితులు తమ బాధలను అర్జీల రూపంలో తెలపడానికి భారీగా తరలివచ్చారు దీంతో పాటూరు గ్రామపంచాయతీ కార్యాలయం, అరవపల్లి షాదీ ఖానా, లేబక సచివాలయం ప్రాంగణం జనాలతో కిక్కిరిసింది. అనంతరం వారు మాట్లాడుతూ గత వైకాపా పాలనలో నాయకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల్లోని ప్రజలు తీవ్రంగా అన్ని రకాలుగా నష్టపోయారని గత పాలకులు బాధితులను ఆదుకోవడంలో విఫలం అయ్యారని వారికి ఎటువంటి న్యాయం చేకూరలేదని అన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్పల లో క్రీడా పోటీలు

నార్పల సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో అండర్ 14, అండర్ 17 క్రీడాకారులకు క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు తెలిపారు. వాలీబాల్, కోకో, చెస్, తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## వరద బాధితులకు లక్ష రూపాయల సీఎం సహాయ నిధికి అందజేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్



టి నరసాపురం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం కేతవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తి సీఎం సహాయ నిధికి లక్ష రూపాయలు చెక్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వరదలకు విజయవాడ



పరిసర ప్రాంతాలు అతలాకుతలం అయిన సందర్భంగా ఎవరు చేయలేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన సుభిక్షంగా ఉందని ఆయన అన్నారు, సీఎం చంద్రబాబు నాయుడు సేవలు మరువలేనివని కొని ఆడారు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉన్నారని ఆయన అన్నారు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు, విద్యా శాఖలో కీలక మార్పులు చేస్తున్న మంత్రిని అభినందించారు లక్ష రూపాయలు వరద బాధితులకు విరాళం ఇచ్చినందువల్ల సీఎం చంద్రబాబు నాయుడు శ్రీరామమూర్తిని అభినందించారు, కార్యక్రమంలో శ్రీరామ్ మూర్తి కుటుంబ సభ్యులను అభినందించారు, కార్యక్రమంలో కుమారులు, శేఖర్ నవీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



## నార్పల లో క్రీడా పోటీలు

నార్పల సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో అండర్ 14, అండర్ 17 క్రీడాకారులకు క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు తెలిపారు. వాలీబాల్, కోకో, చెస్, తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# గ్రామాల్లో కనిపించని స్వచ్ఛత



నార్పల సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారుల ఆర్భాటమే తప్ప ఆచరణలో కనిపించడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. స్వచ్ఛత హి సేవ అంటూ పారిశుద్ధ్యం గురించి అధికారులు చేస్తున్న ప్రచారం ఆర్భాటమే తప్ప గ్రామ పారిశుధ్యం గురించి అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలను నామమాత్రంగా నిర్వహించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ప్రజల్లో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని, ప్రభుత్వ కార్యాలయం పరిసరాల్లో కూడా పారిశుధ్యం అధ్వాన్నంగా ఉన్న పట్టించుకోని అధికారులు స్వచ్ఛత ఈ సేవ అంటూ ప్రచారానికి దిగుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర పేర్కొన్నారు. మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, డ్రైనేజీలను ఆక్రమణలు జరిగాయని, తేలికపాటి వర్షం వస్తే మురికి నీరు రోడ్లమీదకు వస్తున్న పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను



అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర ఘాటుగా విమర్శలు చేశారు. గ్రామాల్లో మురికి నీరు రోడ్లమీద ప్రవహిస్తోందని పట్టించుకునేవారు కరువయ్యారని ఆయన విమర్శలు చేశారు. ప్రభుత్వ అధికారుల చర్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని తెలిపారు. స్వచ్ఛత ఈ సేవ అంటూ ప్రచారం చేస్తున్న అధికార యంత్రాంగం గ్రామస్థాయిలో పారిశుద్ధ్యం ఏ స్థాయిలో ఉందో ఒక్కసారి పరిశీలన చేయాలని కోరారు. విద్యార్థులను వెంటబెట్టుకొని ర్యాలీలు చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. మండల వ్యాప్తంగా దోమలు విజృంభించి ప్రజలకు కాటు వేస్తుంటే ఫాగింగ్ చేయలేక అధికారులు నిర్లిప్తంగా ఉన్నారని గంగాధర ఆరోపించారు. వట్టి మాటలు కట్టిపెట్టోయ్.. గట్టు మేల్ తలిపెట్టవోయ్ అన్న గురజాడ అప్పారావు మాటలు అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా అధికారులు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఒకసారి పరిశీలన చేయాలని కోరారు. ప్రజాధనాన్ని కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సంపద తయారీ కేంద్రాలు అంటూ ఆర్భాటం చేస్తున్న అధికారులు మండలంలో పర్యాటక కేంద్రాల రీతిలో ప్రజలకు దర్శనం ఇస్తున్నాయని పేర్కొన్నారు. మండల అధికారులు ఇప్పటికైనా సంపద తయారీ కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలని, గ్రామీణ పారిశుధ్యం పై మండల అధికారులు శ్రద్ధ చూపాలని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర కోరారు.

## ఉపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ సభ్యులతోపాటు పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు

### -పాల్గొన్న కమిటీ చైర్మన్ ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు

### -విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన సదస్సు



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి చైర్మన్ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణీ,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,దంతులూరి శివాజీరాజు,ముప్పన సావిత్రి,ముప్పన కేశవ్ తదితరులు హాజరయ్యారు ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ, సహ ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని,క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్ళి శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల మౌలిక వసతులైన ఆర్ ఓ ప్లాంట్ పాడైపోవడంతో పునరుద్దరణ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మునుపటి మీటింగ్ లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సైకిల్ షేడ్ నిర్మాణం కొరకు కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు తీర్మానించిన స్థలంలో రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎంపిటిసి పెద్దిరాజు తెలిపారు అలాగే కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు మధ్యాహ్నం భోజనం వంటకాలను పరిశీలించి పలు సూచనలు సలహాలు వంట సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మరిచర్ల శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ చీడి వెంకట రమణ,కమిటీ సభ్యులు పాపాని బద్రి,కుప్పా ప్రశాంత్ కుమార్,కుర్మాసుల అనురాధ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పౌష్టికాహార మాస ఉత్సవాలు



వేటపాలెంసెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : సిమంతాలు, అన్నప్రాసాలు చిన్నపిల్లలు దృఢంగా ఉండాలంటే తృణధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఏ సి డి పి ఓ ఎం సుచిత్ర తెలిపారు. వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పందిళ్ళపల్లి సెక్టార్ లో గల పందిల్లపల్లి గ్రామపంచాయతీలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని పిల్లలకు తప్పనిసరిగా పెట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అంగనవాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆమె పరిశీలించి అభినందించారు . చిన్నపిల్లల బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అనంతరం బియ్యం, కందిపప్పు, నూనె, బాల సంజీవిని కిట్స్, బాలామృతం, పాలు, గుడ్లు అర్హులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రేడ్ వన్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి, హెల్చి ఇమాంబి, ఏఎన్ఎం విజయ్ కుమారి, ఎమ్మెస్ కేలు గాయత్రి, భవాని, అంగనవాడి కార్యకర్తలు ఎస్ పద్మ, పి సుజాత, జి పద్మ, హెప్సిబా, సీయోను కుమారి, షకీలా, తల్లులు పాల్గొన్నారు.



# ఫ్రీ హెూల్డ్ రైట్స్ ఫైల్స్ ను పరిశీలించిన తెనాలి సబ్ కలెక్టర్..



పొన్నూరు సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయం ను గురువారం తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గత ప్రభుత్వం లో ఇచ్చిన ఫ్రీ హెూల్డ్ రైట్స్ ఫైల్స్ ను పరిశీలించారు. రైతులకు అసైన్డ్ భూములను సాగుచేసుకొనుటకు ప్రభుత్వం ఇచ్చిన భూముల దస్తాలను పరిశీలించేందుకు వచ్చినట్లు ఆమె తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంతి, కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజవొమ్మంగి,సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : శుక్రవారం 11కేవి జడ్డంగి ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతులు లైన్లుకు దగ్గరగా ఉన్న చెట్లు కొమ్మలు నరుకుతున్న కారణంగా (ట్రీ కటింగ్) రాజవొమ్మంగి మండలంనకు చెందిన పలు పంచాయతీలైన అమీనా బాద్,చెరుకుంపాలెం, చికిలింత దూసరపాము,జడ్డంగి,కింద్ర,లబ్బర్తి,లాగరాయి,లోదొడ్డి,మారేడుబాక,తంటికొండ,వాతంగి,వంచంగి పంచాయతీలకు ఉ.08.00 గం.నుండి మధ్యాహ్నం 1.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలుపుతూ విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకర రావు కోరారు

## తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ కు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆత్మీయ సన్మానం....

### హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా వేడుకలు....




రామగుండం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : రామగుండం: తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ గా ఇటీవల ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆత్మీయంగా సన్మానించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన వివిధ కులాల ఆత్మీయ అభినందన సభలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని, మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకమైన పదవిని వరించిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం తో పాటు ,ప్రజా శ్రేయస్సు కోసం



పాటుపడే వ్యక్తి అని పేర్కొన్నారు. అన్ని వర్గాలతో. అందరితో ఆత్మీయంగా కలిసి ఉండే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ పగ్గాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రం లోని ప్రజలు ఆశించిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పదేళ్ల గడీల పాలన నుంచి స్వచ్ఛమైన కాంగ్రెస్ పార్టీ చేతికి ప్రజలు పరిపాలన వ్యవస్థ ను అవకాశాన్ని ఇచ్చారన్నారు. ఇదే క్రమంలో ప్రజలు ఆశించిన మేరకు, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి టీం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పార్టీని ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరచడంలో మహేష్ కుమార్ గౌడ్ అనుభవమున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు తోపాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

### -చిట్యాల సుహాసిని రెడ్డి

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు.ఈరోజు ఆమె హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించి బిజెపి సభ్యత్వ నమోదును పరిశీలించారు. జమ్మికుంట పట్టణంలో బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో పాల్గొని పెద్ద ఎత్తున యువకులను, మహిళలను, కార్మిక, కర్షక వర్గాలను బిజెపిలో చేరే విధంగా ప్రయత్నించాలని సూచించారు. ప్రతి బూత్ లో 200 పైన సభ్యత్వాలు నమోదు అయ్యే విధంగా బూతు స్థాయి కార్యకర్తలు అందరూ ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరిట అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. అనతి కాలంలోనే ప్రజల చేత చీత్కరించుకున్న ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిగిలిపోతుందని సుహాసిని రెడ్డి చురకంటించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిజెపికి అండగా నిలిచారని,దానికి నిదర్శనం బీజేపీ కి వచ్చిన 8 పార్లమెంటు స్థానాలు, 77 లక్షల పైచిలుకు ఓట్లు అన్ని ఆమె ఉద్ఘటించారు. తెలంగాణలో రాబోయే ప్రభుత్వం బిజెపిదే అని సుహాసిని రెడ్డి జోష్యం చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచం లో విశ్వగురువు చేయడం కోసం మోడీ గారు చేస్తున్న కృషి కి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని సుహాసిని రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష. బిజెపి సీనియర్ నాయకుడు సతేంద్ర శివన్న, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, ఇటికాల స్వరూప, ఠాగూర్ రాకేష్ ,మోడెం రాజు, పోడేటి అనిల్, రావుల మైపాల్, దారా కృష్ణ, ఉప్పుల శ్రీధర్, తదితరు పాల్గొన్నారు.

# కోట్ పల్లి మండల కేంద్రంలోని

### అక్రమంగా నిర్మించిన డబ్బాలను తొలగించిన అధికారులు ..!!



కోట్ పల్లి సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : కోట్ పల్లి మండల కేంద్రంలో అక్రమంగా నిర్మించిన డబల వాటిపై , గత వారం క్రితం ప్రతి షాప్ కు నోటీసులు అందజేయడం జరిగిందని అధికారులు తెలిపారు. నోటు ఇచ్చిన డబ్బులను తొలగించకపోవడంతో ఈరోజు గురువారం ఇచ్చిన గడువులోగా తొలగించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కోటపల్లి మండల ఎంపీడీవో డానియల్ గత వారం రోజుల క్రితం చెప్పడం జరిగింది ఈ విషయమై ఆయన కోటపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణ ప్రాంతంలో ఉన్నటువంటి డబ్బాల వల్ల రాకపోకులకు ఇబ్బందికరంగా ఉందని ఆయా గ్రామం ప్రజలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు డబ్బాల యజమానులకు పంపాము పంపిన నోటీసులకు స్పందన లేక రాకపో కలకు ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే విధంగా అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేయడంతో బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు మల్లేందుకు ఇబ్బందికరంగా మారడంతో పాటు అంబేద్కర్ కు ఆనుకుని మరికొందరు రేకుల షెడ్డులు ఏర్పాటు చేయడం, మరికొందరు నాళాపై రేకుల షెడ్లు వేయడం పట్ల స్థానికులు పలుమార్లు తమకు ఫిర్యాదు ఇచ్చారని, తాము ఒకటి, రెండుసార్లు అక్రమ నిర్మాణాల ను తొలగించండి అని చెప్పిన వినకుండా మా మండల్ మా ఇష్టం మా దుకాణంలో ఎక్కడైనా వేసుకొని కొనసాగిస్తామని



వ్యాపారస్తులు దుకాణాలను కొనసాగిస్తున్నారు. ఇచ్చిన సమాచారానికి స్పందన లేకపోవడంతో గురువారం నాడు కొనసాగిస్తున్న వాటిపై నోటీసులు ఇవ్వడం జరిగింది 18 వ లోపల స్వతహాగా ఎవ్వరు ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్లను వాళ్లు తొలగించాలని లేనియెడల 19వ తేదీన పోలీసు బందోబస్తు మధ్యన ఎవరికి సమాచారం ఇవ్వకుండా గత వారం రోజుల కిందట తొలగిస్తామని ఎంపీడీవో డానియల్ చెప్పడం జరిగింది చెప్పిన మేరకు ఈరోజు 19వ తారీకు కావడంతో పోలీసు బందోబస్తు తో నాలాపై రేకుల షెడ్లను అక్రమ డబ్బాలను ఎంపీడీవో డానియల్ ఆధ్వర్యంలో తొలగించడం జరిగింది ఎస్సై స్రవంతి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్. మండల అధికారులు తదితరులు ఉన్నారు ....

## ప్రకృతి వ్యవసాయం అధిక లాభదాయకం ఆరోగ్యానికి ఎంతో మేలు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో తాటియాకుల గూడెం పంచాయతీలోని డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు రాయి సుబ్బారావు, కేసు బోయిన అబ్బులు , చెందిన వరి పొలంలో డ్రోన్ తో తక్కువ ఖర్చుతో సేంద్రియ మందు లుతొగురువారం మాస్టర్ ట్రైనింగ్ ధర్మరాజు ఆధ్వర్యంలో మందులు పిచికారి చేశారు ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ ఎకరం వరి పొలంలో ప్రకృతి వ్యవసాయం మా సంస్థ ద్వారా రైతుకి 250 రూపాయలతో సేంద్రియ పద్ధతుల్లో ఇంటి వద్ద ద్రావణాలు తయారుచేసుకుని పంట పొలాల్లో వినియోగించడం సేంద్రియ పద్ధతుల్లో అధిక దిగుబడిని ఇవ్వడం జరుగుతుందని పంటలకు పట్టేటువంటి చీడపురుగులు నివారణకు బ్రహ్మాస్త్రం, అగ్నిసాస్త్రం ,వంటి రసాయనాలను ప్రకృతి సహజ సిద్ధంగా లభించే అటువంటి ఆవు పేడ గోమూత్రం వంటి సాహసిద్ధమైన సీతాఫలక ఆకులు ఉమ్మెత్త ఆకులు గానుగ ఆకులు మునగ ఆకులు తో తయారు చేసుకుని వరుసాగులో పురుగులు నివారణ కొరకు వీటిని ఉపయోగించి నివారించుకోవచ్చు అన్నారు వరి సాగులో ఉపయోగించేటువంటి రసానిక పెట్టి సైడ్స్ మానవ ఆరోగ్యానికి హానికరంగా తయారయ్యా అన్నారు వీటి ఉపయోగాల వల్ల హార్ట్ ఎటాక్ లు చర్మవ్యాధులు ప్రతి ఒక్కరు గురవుతున్నారని అన్నారు సాహసిద్ధమైనటువంటి రసాయనాలను ఇంటి వద్ద తయారు చేసుకుని పంట పొలాల్లో ఉపయోగించడం ద్వారా పంటలకు పట్టిన చీడ పురుగులను నివారించుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో తాటి యాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన పార్టీ మండల కన్వీనర్ చిర్రి శ్రీనివాస్, జనసేన పార్టీ జీలుగుమిల్లి మండల టౌన్ అధ్యక్షులు కోల మధు, దేవిద్రాజు, ప్రకృతి వ్యవసాయ మార్కెట్ఎంటి శాంత కుమారి, ఎల్ టి యు నాగలక్ష్మి ,చిటికెల పాటేశ్వరి, ఎన్ఎఫ్ఓ మౌనిక ,ఐ ఎస్ ఆర్ పి గంధం వెంకీ, పి. స్పందన, ఎన్ .మంగ ,కే .పాపారావు, టి .రమేష్, కే. గంగరాజు, ఐ ఎస్ ఆర్ పి టి కిషోర్ ,పి .చంద్రావతి, రైతులు మంగరాజు ఉలవల కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు

## కుమారుడి స్మారాకార్థం రూ.కోటి విలువ చేసే భూమి విరాళం ఇచ్చిన తల్లితండ్రులు



రామడుగు,సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) : రామడుగు మండలం గోలి రామయ్య పల్లి గ్రామ పరిధిలోని నునుకొండపల్లికి చెందిన కీర్తిశేషులు నునుగొండ ప్రభాకర్ స్మారకార్థం రూ. కోటి విలువ చేసే ఎకరా 6 గుంటల స్థలాన్ని ప్రభాకర్ తల్లిదండ్రులు నునుగొండ రామవ్వ లస్మయ్య కుటుంబ సభ్యులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభాకర్ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన డబ్బులు రూపాయలు 40 వేలు రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్పుల ఆంజనీప్రసాద్ అందజేశారు. విరాళంగా అందజేసిన స్థలం వద్ద విగ్రహం ఏర్పాటు చేయగా గురువారం ప్రభాకర్ విగ్రహాన్ని తల్లిదండ్రులు రామవ్వ లక్ష్మయ్య లతో పాటుగా కుటుంబ సభ్యులు రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవాధ్యక్షుడు ఉప్పుల ఆంజని ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్పుల ఆంజనీ ప్రసాద్ మాట్లాడుతూ ,గోలి రామయ్య పల్లి గ్రామ పరిధిలోని నునుగొండపల్లి చెందిన రామవ్వ- లస్మయ్య దంపతులు రూ. కోటి విలువ చేసే స్థలాన్ని విరాళంగా అందజేయడం హర్షనీయమన్నారు.ఇలాంటి ఆదర్శ దంపతులను సన్మానించు కోవడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు నునుగొండ ప్రభాకర్ ,నునుగొండ అశోక్, కాంగ్రెస్ మల్లేశం ,పంచాయతీ కార్యదర్శి అక్షిత లతో పాటుగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒక్కరోజు జీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి కి అందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సిఎండి బలరాం నాయక్...



రామగుండం సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :తెలంగాణ సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒక్కరోజు జీతాన్ని 10,25,65,273.18/- రూపాయలను చెక్కును సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి అందజేస్తున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , సిఎండి బలరాం నాయక్ ,రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, ఐఎన్టియుసి నాయకుడు జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనాలు శ్రీశైలంలో చివరి రోజు కావడంతో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ. ప్రసాద్ రావు



శ్రీశైలం, : నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఈరోజు 11 వ రోజు గణేష్ నిమజ్జనం దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ,జి. ప్రసాద్ రావు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి విధులకు పంపించారు. అనంతరం గణపతులను ఏర్పాటు చేసినటువంటి గణపతి ఉత్సవకమిటీ



వారికి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు అల్లర్లు, గొడవలు చేయరాదని సలహాలు సూచనలుఇవ్వడం జరిగింది. మరియు ఏ విగ్రహం వద్ద అయినను గొడవలు చేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని గణపతి విగ్రహం సభ్యులతో సీఐ, ప్రసాద్ రావు చెప్పడం జరిగింది. అలాగే సాయంత్రం వేళ గణపతులను పాతాళ గంగలో నిమజ్జనం చేసే సమయమున ఒకరికొకరు సమన్వయం పాటిస్తూ జాగ్రత్తగా నిమజ్జనాలు చేసుకోవాలని ప్రతి ఒక్క గణపతి భక్తులకు చెప్పడం జరిగింది.

## వేలంపాటలో లడ్డు అందుచేత ......



కరీంనగర్ : కొత్తపెల్లి పట్టణంలోని పద్మనగర్ మొదటి వీధిలో గల మిత్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11 నవరాత్రుల పూజలు అందుకున్న లడ్డూ వేలంలో బైరి రాజేశ్వరి- మునీందర్ 36116/- లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల కవిత చంద్రశేఖర్, దూస మునీందర్, మిత్ర యువసేన సభ్యులు, భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## ఏఎఫ్ ఏ కాలజీ వారి సేంద్రియ పద్ధతి ప్రతి రైతు ఉపయోగించుకోవాలి

### కలెక్టర్ వినోద్ కుమార్





శెట్టూరు ? మండల పరిధిలోని యర్రబోరెపల్లి గ్రామానికి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐపీఎస్ వారు బుధవారం రోజున ఏఎఫ్ ఏ కాలజి వారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాబార్డ్ వాటర్ షెడ్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన ఏ ఎఫ్ ఏ కాలెజి సేంద్రియ పద్ధతిలో అంజన్ రెడ్డికి చెందిన టమోటా పండించిన పంటను పరిశీలించడం జరిగింది. అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార మహోత్సవాల 2024 కార్యక్రమంలో పాల్గొనడం కూడా జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలలో పిల్లలకు గర్భవతుల బాలింతలకు. మంచి పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందించాలని వారు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు వారికి తెలపాలని సూచించారు.అదేవిధంగా రైతులు కూడా ఏ ఎఫ్ ఏ కాలజీ వారు ఏర్పాటు చేసే సేంద్రియ పద్ధతి ద్వారా పంటలకు పిచికారి చేయాలని క్రిమిసంహారక మందులు వాడటం వల్ల భూమి సారవంతతను తగ్గుతుందని అధిక రేట్లు కూడా ఉంటాయని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయ పద్ధతినే వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్టీవో రాణి సుస్మిత ఏ ఎఫ్ ఎకాలజి అధికారులు భాస్కర్ బాబు రుద్రయ్య సిబ్బంది మండల అధికారులు అంగడి వాడి సిబ్బంది పాల్గొన్నారు

## టీయూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ కమిటీ సభ్యులుగా కరీంనగర్ కు చెందిన జర్నలిస్టుల నియామకం



కరీంనగర్ జిల్లా బ్యూరో : తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే, ఐజేయు) రాష్ట్ర అనుబంధ కమిటీ లను ప్రకటించగా జర్నలిస్టు రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులుగా బి జయసింహారావు, ఎన్ మహేంద్ర చారి, సోషల్ అండ్ డిజిటల్ మీడియా క్యాంపెయిన్ కమిటీ సభ్యులుగా ఒంటెల కృష్ణ, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యునిగా ఈద మధుకర్, జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ కమిటీ సభ్యునిగా చిగురు మామిడి మండలాకి చెందిన మారుతి ప్రకాష్ నియామకం అయ్యారు. హైదరాబాదులోని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కే విరహత్ అలీ ప్రతిపాదించగా,రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. నియామకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యర్శి కే రామనారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు కరీంనగర్ జిల్లా కన్వీనర్ నగునూరి శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.



## తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్???

### ఛాంపీయన్‌షిప్ పోటీలకు తేజస్ విద్యార్థులు




కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీలో ఈనెల 19 నుంచి 20 వరకు జరుగనున్న తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్??? ఛాంపీయన్‌షిప్ పోటీలకు కొత్తపల్లికి చెందిన తేజస్ జూనియర్ కళాశాల, డిఫెన్స్?? అకాడమీకి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ సీహెచ్ సతీష్‌రావు పేర్కొన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కం స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్??? ఎంపిక పోటీల్లో పాల్గొన్న కళాశాలకు చెందిన ఎం ప్రేమ్‌కుమార్ అండర్-18 విభాగంలో 1000 మీటర్ల పరుగు పందెం, షాట్‌ఫుట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడన్నారు. అలాగే కళాశాలకు చెందిన మరో విద్యార్థి పి రాంచరణ్ అండర్-18 లాంగ్‌జంప్ విభాగంలో మొదటిస్థానం సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడన్నారు. వీరిని బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్, అధ్యాపకులు అభినందించారు. రాష్ట్రపోటీల్లో సైతం సత్తాచాటి జిల్లా కీర్తిని చాటి చెప్పాలన్నారు.

# పరస్పర రైతు సాగు పంటలు సస్యశ్యామలం కావాలి.

-కుందరపమ్మ తల్లి మీ పంటలు దిగుబడి వచ్చేలా మిమ్మల్ని చల్లగా దీవించాలి.

-ఆపిలే పల్లెలో ఐదంతస్తుల పంటల నమూనా పరిశీలన.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

-150 ఎకరాల్లో 22 మంది రైతులు ఐదు రకాల మొక్కలు పెంచిన వైనం.

-కుందుర్పి మండలంను పరస్పర రైతులు మరో ఇజ్రాయిల్ ఎదగాలి.

-మెట్ట రైతులు సహాయ సహకార సంఘం సాగు బేష్...



కుందుర్పి,: పరస్పర మెట్టు రైతులు 22 మంది సంఘటితంగా ఏర్పడి పరస్పర రైతు సంఘం ఆధ్వర్యంలో సాగుచేసిన ఐదు రకాల పంటలు సస్యశ్యామలం కావాలని, కుందురపమ్మ దేవత తల్లిని పంటలు దిగుబడి అధికంగా వచ్చేలా మిమ్మల్ని చల్లగా దీవించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అమ్మవారిని ఆకాంక్షించారు. బుధవారం మండల పరిధిలోని అపలేపల్లి గ్రామ చివరన 2021 డిసెంబర్ 1న ఐదంతస్తుల పంటల నమూనాను ఆర్డిటి అనుబంధ సంస్థ ఏఎఫ్ఏ కాలేజీ సంస్థ నాబార్డుతో సుమారు రూ, కోటి రూపాయల నిధులు పైలెట్ ప్రాజెక్టు వ్యయంతో వెచ్చించి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ క్రమంలోనే ఈ పొలంలో మామిడి, జామ, పనస, నేరేడు, ఉసిరి, మొక్కలను నాటారు. తొలత సాగుకు పనికిరాని బీడు భూమితో సాగుకు నోచుకునేలా అనువుగా రైతులు సంఘటిత పరిచి ఎకాలజీ సంస్థచే మార్చుకునేలా పనులు చేశామని రైతులు కలెక్టర్ కు వివరించారు. అంతేకాకుండా పొలాలలో పెసరు, వేరుశనగ, కంది, పంటలు పండ్ల తోటల మధ్యలో సాగును ఐదు రకాల మొక్కలను జిల్లా కలెక్టర్ పరిశీలించినారు. పరస్పర మెట్ట రైతు సంఘం సభ్యులను ప్రశంసించారు. ఈ పైలట్ ప్రాజెక్టు రైతు సంఘం సభ్యులు మహిళలు ఎలా పొలాన్ని అనువుగా మలుచుకున్నారని, జిల్లాలో కరువుకు నిలయమైన మా ప్రాంతంలో పండ్ల తోటలే శరణ్యంగా భావించామని కలెక్టర్ చెప్పారు. దీర్ఘకాలిక పంటలు ఐదేళ్లకు అల్లనేరేడు మామిడి పంటలు దిగుబడికి కాతకు వస్తాయని, స్వల్పకాలిక పంటలు మూడేళ్లకు ఉసిరి జామ సీతాఫలం పంటలు పల సాయం అందిస్తాయని కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులతో మాట్లాడారు. మీరు సమిష్టిగా ఉండి రైతులు వర్షాభావం తక్కువగా ఉన్న ప్రాంతంలో 150 ఎకరాల్లో పండ్ల మొక్కలు పెంచడం హర్షించదగ్గ విషయం అన్నారు. కుందర్పి మండలాన్ని పండ్ల తోటల పెంపకంలో తక్కువ వర్షపాతం పడే ప్రాంతమైన దేశంలో ప్రసిద్ధిగాంచిన మరో ఇజ్రాయిల్ దేశంగా కుందుర్పిని మార్చాలని కోరారు. రైతు అతావుల్లాను కలెక్టర్ ఈ పంటలో అభివృద్ధిని ఎలా సాధించారని అడిగారు. 22 మంది రైతులు ఐక్యంగా ఏర్పడి పరస్పర మెట్ట రైతులు సహాయ సహకారం సంఘంతో రైతులు పంటలు సాగు పురోబి అభివృద్ధి సాధించా మన్నారు. కుందుర్పికి పేరు ఎలా వచ్చిందని మహిళా సభ్యులను కలెక్టర్ అడగగా, కుందుర్పి గ్రామ కొండపైన గ్రామదేవత కుందర్పమ్మ స్వయంభువుగా వెలిసిందని చెప్పారు. పొలాల్లో అడవి జంతువులు ఏమైనా వస్తున్నాయా అని ఆరా తీయగా ఎలుగుబంటి నెమళ్ళ చిరుతలు వస్తాయని చెప్పారు. డ్వాక్రా రుణాలను మహిళలు రుణాలు పొందుతున్నారా అడగగా, డ్వాక్రా రుణం పొంది పొట్టేళ్లను కొనుగోలు చేసి పోషించి తిరిగి రుణం చెల్లించామని మహిళా సభ్యులు కలెక్టర్కు తెలిపారు. అంతకుముందు సెట్టూరు మండలంలోని ఎర్రబోరెపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన నాబార్డ్ వాటర్ షెడ్ పై అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో, రాణి సుస్మిత, జెడి ఉమామహేశ్వరమ్మ వీడి రఘురాం రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, నరసింహారావు, అనుబంధ సంస్థ, డైరెక్టర్ ,వైవి, మల్లారెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ,పోలీస్ అధికారులు, జిల్లా జెడి, తాసిల్దార్ శ్రీనివాసులు ,ఎంపీడీవో, లక్ష్మీనరసింహ, సెట్టూరు ఎస్సై రాంభూపాల్, ఏఎస్ఐ జి విజయ్ కుమార్,ఇతర శాఖల అధికారులు ,పోలీసు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల మొగ్గు చూపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

కళ్యాణదుర్గం : ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. దశాబ్దాల క్రితం ఉన్న ప్రకృతిలో సరైన సమతుల్యతను పునరుద్ధరించడానికి రైతులు రసాయనాలు మరియు పురుగుమందులు ఉపయోగించకుండా తమ పొలాల్లో సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలన్నారు. త్వరలో బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల నుంచి కార్పొరేట్ సంస్థలను ఆహ్వానిస్తూ జిల్లా స్థాయిలో వ్యవసాయోత్పత్తుల కొనుగోలుదారుల-అమ్మకందారుల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కళ్యాణదుర్గం మండలం వెంకటంపల్లిలో నిర్మాణ దశలో ఉన్న కోల్డ్ స్టోరేజీ, కలెక్షన్గ్రేడింగ్ సెంటర్ సౌకర్యాన్ని ఆయన పరిశీలించారు. నాబార్డు నిధులతో యాసియన్ ఫ్రాటెర్నా ఎకాలజీ సెంటర్ ద్వారా అమలవుతున్న పలు వాటర్‌షెడ్ నిర్మాణాలపై రోజంతా పర్యటించిన సందర్భంగా అనంతపురం జిల్లా సెటూరు మండలం యర్రబోరేపల్లి, కుందుర్పి మండలం అప్పిలేపల్లి, కళ్యాణదుర్గం మండలం మల్లాపురంలో పలు రైతులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా అనేక వందల ఎకరాల బీడు భూములను పచ్చని ప్రకృతి దృశ్యాలుగా మార్చిందన్నారు. యర్రబోరేపల్లిలో నాబార్డు నిధులతో ముగింపు దశలో ఉన్న ప్రాజెక్టు ప్రయోజనాలను ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద గ్రౌండింగ్ చేయడం ద్వారా ముందుకు తీసుకెళ్లాలని మండల అభివృద్ధి అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు. యర్రబోరేపల్లి వద్ద రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ వాటర్‌షెడ్ ప్రాజెక్టు ద్వారా తమ పంటలకు సరిపడా నీటిని అందించడంలో వారు కష్టపడి సాధించిన విజయాన్ని తెలుసుకున్నారు. సాగు ఖర్చు తగ్గించేందుకు ఇంకా ఎలాంటి సహకారం కావాలో జాబితా చేయాలని కోరారు. "సేంద్రీయ లేదా సహజంగా పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధరలను అందించడం కోసం, కొనుగోలుదారులను జిల్లాకు తీసుకువస్తాము" అని ఆయన చెప్పారు. అనంతరం అంగన్వాడి





సెంటర్ నందు ఏర్పాటుచేసిన పౌష్టికాహార వారోత్సవంలో పాల్గొని గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వర్షాధార రైతుల సహకార సంఘం (రాఫ్సీ )లో చేరిన 22 మంది రైతులకు చెందిన 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అప్పిలేపల్లి అగ్రోకాలజీ బ్లాక్‌లో, ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ మరియు నాబార్డ్ ద్వారా ప్రోత్సహించబడిన ఐదు-పొరల వ్యవసాయ నమూనాతో బంజరు భూమిని పచ్చని ప్రకృతి దృశ్యంగా మార్చవచ్చన్నారు. మహిళా రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. సహజ వ్యవసాయ పద్ధతులు మరియు వార్షిక పంటలతో పాటు పండ్ల చెట్లను నాటడం ద్వారా బీడు భూములను విజయవంతంగా సాగు భూములుగా మార్చేందుకు జిల్లాలోని ఇతర రైతులకు మీరు శిక్షణ ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను" అని జిల్లా కలెక్టర్ తెలిపారు. వాటర్‌షెడ్ ప్రాజెక్టులు, భూసార పరిరక్షణ పద్ధతులు, ట్రెంచింగ్, బండింగ్‌లు, రైతులకు నీరు అందేలా చేయడం వంటి పనులను ఎ.ఎఫ్.ఎకాలజీ సెంటర్ చేపట్టడం అభినందనీయమన్నారు. మల్లాపురం, యర్రబోరేపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయానికి నీరు లేక భూగర్భ జలాలు ఉండేవని, కొన్ని చోట్ల తాగునీటిలో కూడా ఫ్లోరైడ్ ఎక్కువగా ఉందని తెలిపారు.లి సహజ వ్యవసాయానికి ఇన్‌పుట్ సబ్సిడీ మల్లాపురంలో నిగ్రామస్థులు సహజ



పద్ధతుల ద్వారా పంటలను పండించడానికి ఇన్‌పుట్ సబ్సిడీలను అందించాలని రైతులలు కోరారు.ఇది చాలా మంది రైతులు ఈ పద్ధతులను అనుసరించడానికి మరియు వారి ఉత్పత్తులకు అధిక ధరలను పొందడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుందని వారు భావించారు."సహజ పద్ధతుల ద్వారా కూరగాయలు లేదా వేరుశెనగ పండించేటప్పుడు మాకు తక్కువ దిగుబడి వస్తుంది, అందువల్ల అధిక ఆదాయాన్ని తిరిగి పొందేందుకు, ఎక్కువ మంది రైతులు ఎరువులు మరియు పురుగుమందులను ఉపయోగిస్తున్నారు" అని మల్లాపురంలోని సహజ వ్యవసాయంలో శిక్షకురాలు వన్నూరమ్మ చెప్పారు. అనంతరం రైతులకు మట్టి నమూనా పరీక్ష కార్డు లను మరియు ఉలవలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. మల్లాపురం,యర్రబోరేపల్లిలో జరిగిన సమావేశానికి హాజరైన వారిలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి రాణి సుస్మిత, ఎంఆర్ఓలు, ఎంపిడిఓలు లేదా మూడు మండలాలు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. రఘునాథ్ రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి బిఎంవి నరసింహారావు, అనుబంధ డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి, ఇతర సిబ్బంది ఉన్నారు.

## గొర్రెల పెంపకంపై శిక్షణ



ఎమ్మిగనూరు : మండల పరిధిలోని బనవాసి గ్రామం దగ్గర ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం నందు గొర్రెల పెంపకంపై పది రోజుల శిక్షణా కార్య క్రమాని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె కార్యక్రమ సమన్వయకర్త డా.కే రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ గొర్రెల పెంపకంతో లాభసాటిగా ఉపాధి పొందవచ్చ మరియు వీటి ద్వారా ప్రతి ఒక్కరు జీవన ఉపాది పెంపొందించుకోవాలన్నారు.కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ(ఆర్ ఎస్ ఈ టి ఐ)ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.ఎం.వి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెల పెంపకంలో యాజమాన్య పద్ధతులు వివరించారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు సమన్వయకర్త ఎం బి రమేశ్ పాల్గొన్నారు.

## పలు గ్రామాల పాఠశాల ఆవరణలో స్వచ్ఛహిత సేవా కార్యక్రమం భాగంగా మొక్కలు నాటటం

### ప్లాస్టిక్ రహిత వాతావరణం సాధించాలి: ఫారెస్ట్ ఆఫీసర్ నాసిర్ ఝా



బండి ఆత్మకూరు మండలం : నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలోని లింగాపురం నారాయణపురం గ్రామాల్లో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటి అడవుల్లో ఎక్కడ కూడా ప్లాస్టిక్ను వాడరాదని 100% ప్లాస్టిక్ రహిత వాతావరణము సాధించాలని, చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా చేయించడం . జరిగింది. స్వచ్ఛ కే మాకే నామ్ కార్యక్రమాల్లో భాగంగా కోబ్రా బేస్ క్యాంప్ జాగ్వార్ బేస్ క్యాంప్ బంగోలియన్ బేస్ క్యాంప్ యందు మొక్కలను నాటి చుట్టుపక్కల పరిశుభ్రతను చేయించడమైనది. అలాగే మిషన్ లైఫ్ కార్యక్రమాల్లో భాగంగా వ్యర్థ పదార్థాల నుండి ఏ విధంగానైనా పర్యావరణానికి హాని కలిగించకుండా వాటిని రీసైక్లింగ్ పద్ధతి ద్వారా ఉపయుక్తం చేసుకోవాలో కంపోస్టు మరియు చెత్త నుండి బయోగ్యాస్ ఇంధన శక్తిని ఉపయోగించుకోవాలో విద్యార్థులకు తెలియపరచడమైనది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నారాయణపురం లింగాపురం జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అధ్యాపక సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది తేజ ఎఫ్ ఎస్ ఓ ఓంకారం సెక్షన్ వి హైమావతి ఎఫ్ బి ఓ ఓంకారం నార్త్ బీటు ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండల బిజెపి నాయకులు ఎలాంటి సమాచారం లేకుండా ఆల్ పార్టీ మీటింగ్..!!

-వికారాబాద్ జిల్లా బిజెపి కార్యదర్శి సారా జగన్..!!

-నవబుపెట్ బిజెపి మండల ఇంచార్జ్ సోమనోళ్ల రామకృష్ణారెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించాలి అని బిజెపి నవాబుపేట్ మండల ఇన్చార్జ్ రామకృష్ణారెడ్డి మరియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి రాబోయే సర్పంచ్ ఎన్నికల ఓటర్ లిస్ట్ గురించి చర్చించాలి. కానీ గురువారం నవబుపేట్ మండల కేంద్రంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల మీటింగ్ కాకుండా కొన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలని ప్రశ్నించారు. మండల అధికారులు బిజెపి పార్టీ మండల నాయకులకు ఎవరికి చెప్పారు తెలియదని అన్నారు. మండల నాయకులు ఈ విధంగా ఒంటెద్దు పోకడ పోవటం అన్ని పార్టీలను కలయికలో తారతమ్యాలు చూపడం సరైనది కాదని ఆరోపించారు.



## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్టు 2800/- స్వాధీనం

రేపల్లె సెప్టెంబర్ 19 (జనం రిపోర్టర్) :రేపల్లె పట్టణం నిజాంపట్నం రోడ్డు,వినాయకుడి గుడి ఎదురు19 వార్డు లో పేకాట ఆడుచున్నారని సిఐ మల్లికార్జున రావు కి రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులకు తీసుకుని వారి వద్ద నుండి 2800/- రూపాయలు స్వాధీనం చేసుకున్నారు వీరిని కోర్టులో హాజరుపరచునున్నట్లు సీఐ తెలిపారు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘిక కార్యక్రమాలు పాల్ పడితే చట్టపరమైన చర్యలు తప్పు వని ఆయన హెచ్చరించారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 11,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com